స్థానిగం 1ళ.ఏ రిజిస్టరు నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 14 నంచిక: 79 : : హైదరాబాద్, మంగళవారం 28 - 3 - 1961 :: 4 పేజీలు: 7 నయాపైసలు

101374

మహారాష్ట్రంలో ఆత్మహత్యలు

బొంబాయి, మార్చి 27: గతసంవత్సరం ఎనిమిది నెలలలో మే నుండి డిసెంబర్ లోగా మహారాష్ట్రంలో 1248 ఆత్మహత్యలుజరిగినవి.

ఇందులో 669 పురుషులని, 574 స్త్రీలని ముఖ్యమంత్రి వై. బి. చ్యవన్ మహారాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడి చేశారు.

దీర్ఘవ్యాధులు, గృహకలహాలు, నిరుద్యోగం దారిద్ర్యం వరి తులలో తప్పుట మతిభ్రమణ ప్రేమవ్యవహారాలలో విఫలతవల్ల పర్వ డిన నైరాశ్యం అక్రమ గర్భధారణల్లాంటివి ఆత్మహత్యలకు కారణ ములని శ్రీ చ్యవన్ పేర్కొన్నారు.

గోవధ నిషేధ బిల్లు పరిశీలన

సెలక్టు కమిటీకి మరో 4 మాసాలు గడువు

హైదరాబాదు, మార్చి 27: గోవులు, అర్రెలవధ నిషేధ బిల్లుపై తమ నివేదికను సమర్పించుటకు సెలక్టు కమిటీకి ఆంధ్రప్రదేశ్ శాసన సభ 4 మాసాల గడువునిచ్చింది. ఈ బిల్లు 1958 లో సెలెక్టు కమిటీకి నివేదించబడింది. 4 మాసాలు గడువును పొడిగించుటకు వ్యవసాయ, కార్మిక మంత్రి శ్రీ ఎన్. రామకందారెడ్డి తీర్మానమును ప్రతిపా దించగా కమిటీ ఇప్పటికే 4 సంవత్సరాలు గడువు తీసుకున్నదని, ఈ సమయంలో కొన్ని రాష్ట్రాలు ఇట్టి బిల్లులనుకూడ ఆమోదించినవని, మరే ఆలస్యములేకుండా ఇతర రాష్ట్రాలను అనుసరించి తీసుకుని ప్రభు త్వము చట్టాన్ని అంగీకరించవచ్చని శ్రీ జనవ మానయ్య అన్నారు.

మంత్రివర్గ విస్తరణ సమస్యపై శ్రీ కృష్ణప్ప సంప్రదింపులు

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

అలారం గడియారాల ఫ్యాక్టరీ, నాగార్జున సాగర్ - హైదరాబాద్ విమాన సర్వీస్

హైదరాబాదు, మార్చి 27

హైదరాబాద్‌లో అలారం గడి యారాల ఫ్యాక్టరీ స్థాపన ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో నున్నదని నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శ్రీ వావి లాల గోపాల కృష్ణయ్యకు సమా ధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలిపారు.

అయితే యీ ఫ్యాక్టరీని స్థాపించు టంపని, విదేశీ సంస్థతో సహాయకా ఒడంబడిక యింకా అతిమంగా నిర్ణ యింపబడలేదట.

మన్నిపట్టు పరిశ్రమల ఫ్యాక్టరీని కాన్పూర్‌లో స్థాపించాలని కేంద్రా న్ని కోరడం జరిగిందని. పాంతేశిక [illegible] ఫ్యాక్టరీ స్థాపన స్థల [illegible] పరిశీలించి నివేదిక పంపించిన [illegible] కేంద్రం తమ నిర్ణయాన్ని [illegible] శ్రీ డి. యల్లమందా [illegible] ముఖ్యమంత్రి చెప్పారు.

[illegible] ప్రత్యుత్తరిస్తూ [illegible], గ్రేడెడ్ అస్సిస్టాన్ [illegible] 1951 పరిశ్రమలచట్టం [illegible] హైదరా [illegible] సిమెంట్ వస్తువుల [illegible] 16, 1961 లో భారత [illegible] పంపబడిందని. [illegible] 1960 జూన్ 11న [illegible] పని పొధారణ [illegible] అనుగుణంగలదిందని ముఖ్యమంత్రి [illegible] తెలుపబడింది. [illegible] పొదుపు ఆచర [illegible] నివేదికను ముఖ్య [illegible] పెట్టారు.

[illegible] శ్రీ నిరోధంపై [illegible] ప్రత్యేకాధికారి నివేదిక

అయితే దూపుమూపుటకు తీసుకో వలసిన తత్వరమను గూర్చి పరిశీలన జరుపుచున్నట్లు - బొంబాయికి పంప బడిన ప్రత్యేకాధికారి తన నివేదికను సమర్పించాడని ముఖ్యమంత్రి తెలియ జేశారు.

డాక్యుమెంట్లు వ్రాయు వారికి లైసెన్సు నిబంధనలు

భారత రిజిస్ట్రేషన్ (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టం 1960 క్రింద డాక్యు మెంట్లను వ్రాయువారికి లైసెన్సుల నిచ్చు నిమిత్తము రిజిస్ట్రేషన్, స్టాం పుల రిజిస్ట్రార్ యేదయినా నిబంధ నలను రూపొందించారా? అని శ్రీ పి. కోదండరామయ్య ప్రశ్నించగా అవు నని ఉప ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు. 1961 ఫిబ్రవరి 28న ఆంధ్ర ప్రదేశ్ గజెట్‌లో ప్రచురించ బడిన యీ నిబంధనలు అప్పటినుండి అమలు లోకి వచ్చినవని కూడ ఆయన తెలి పారు.

శ్రీకాకుళంజిల్లావలాసాలో డిసెం బర్ 1న జరిగిన అగ్ని ప్రమాదములో 9 గృహాలు దగ్ధమయి పోయాయని, అందువల్ల రు. 5,900 నష్టం కలిగినట్లు అంచనా వేయబడిందని, 4 గురు బాధి తులకు ఒక్కొక్కరికి రు 30 ప్రకా రం రు. 120 పంచబడినవని శ్రీ పి. రాజ్‌గోపాల్‌కు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

శ్రీ ఎస్. వెంకయ్యకు ఆదేముంత్రి ప్రత్యుత్తరమిస్తూ రి వెన్యూ శాఖ చిన్నతరహా నీటివనరుల నిర్బంధి వేత నాలు రివైజ్ చేయబడలేదనిచెప్పారు.

ఖోస్లా కమిటీ నివేదిక

చిన్నతరహా నీటివనరులపై ఖోస్లా కమిటి సమర్పించిన నివేదికను సభలో ప్రవేశపెడుతూ నివేదిక సలహాలపై తమ అభిప్రాయాన్ని తెలుపుమని నీటిపారుదల చీఫ్ ఇంజనీర్ కోరబడి నారని, ఆయన అభిప్రాయాలు యింకా ప్రభుత్వానికందలేదని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

నాగార్జున సాగర్ - హయిదరాబాదుల మధ్య విమానసర్వీస్

నాగార్జునసాగర్ - హైదరాబాదుల మధ్య విమాన సౌకర్యమున కయి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్య ర్థించిందని శ్రీ కాళీరెడ్డికి మంత్రి శ్రీ అల్లూరి సమాధానమిచ్చారు.

హైదరాబాదునుండి నాగార్జున సాగర్‌కు ఒక పటల్ సర్వీస్‌ను నడ పుచు దానిసౌకర్యమును విజయవాడ వరకు కలిగించు విషయమై పరిశీలిం చుటకు ఢిల్లీ విమానయాన డైరెక్టరు జనరల్ గోరబడినారు. నాగార్జున సాగర్ వద్దగల విమాన కేంద్రం విమా నాలు దిగుటకు ప్రత్యేకంగా రాత్రి మేల్ సర్వీస్ మరియు ఆక్సిలిరీ విమాన సర్వీస్ శిక్షణకు వుపయో గించ వీలుందేమోకూడ తెలుపాల్సిం దిగా ఆయన కోరబడినాడు. అయితే హైదరాబాద్ - నాగార్జున సాగర్‌ల మధ్య విమానం నడపు ఉద్దేశంలేదని, శిక్షణవిషయంలో కూడ అదిఅంత వుపయోగకారిగా నుండదని డైరె క్టర్ తెలియజేశారట.

కృష్ణా, గోదావరినదీజలాలను ఆం ధ్రకు వినియోగించుకొను విషయము లోను, అంతర రాష్ట్రీయ ఒడంబడిక పైనను ఖోస్లాకమిటీ నివేదికను పరి శీలించుటకు లేదా మార్పుటకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరలేదని శ్రీ కాళీ రెడ్డికి మంత్రి తెలిపారు.

అల్లాదుర్గు పటేల్, పట్వారీల సస్పెన్షన్

మెదక్ జిల్లా అల్లాదుర్గు పట్వారీ మాలిపటేల్ చిన్న మొత్తాల పొదుపు నకు డబ్బును వసూలుచేసి తాలూకా ట్రెజరీలోను, పోస్టాఫీసులోను త్వరగా దాఖలు చేయలేదని, యీ విషయమై రైతులు అందోల్ తహ శీలుదారుకు తెలిపారని, ఆ తర్వాత డబ్బు తాలూకా కార్యాలయంలో దాఖలుచేసి సర్టిఫికెట్లు కొనిరైతులకు యిచ్చారని. ఆ గ్రామాధికారులపై తాత్కాలింగా డబ్బు దుర్వినియోగం చేశారను నేరము మోపి సస్పెన్షన్‌లో ఉంచబడినారని, శ్రీ బసవ మాన య్యకు ఆర్థికమంత్రి చెప్పారు.

బంచాకులను షెడ్యూల్డుతెగలలో చేర్చబడలేదని, భారత ప్రభుత్వము యీ విషయాన్ని పరిశీలించు చున్న దని, శ్రీమతి మాసూమా తెలిపింది.

నాలాగర్ కమిటీ సిఫార్సులు

శ్రీ బి. వి. శివయ్యకు సమా ధానమిస్తూ వ్యవసాయ శాఖోద్యో గుల వేతనాలు పెంచుటకు నాలాగర్ కమిటీచేసిన సిఫార్సులను భారత ప్రభుత్వం అంగీకరించి రాష్ట్ర ప్రభు త్వాలకు ఖర్చులో 1960 62 వరకు 50 శాతం భరించుటకు నిర్ణయించిం దన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించు చున్నదని శ్రీ రామచం ద్రారెడ్డి చెప్పారు.

భద్రాద్రి రామాలయ పునర్ నిర్మాణానికిగాను ఆంధ్రప్రభ సేకరిస్తున్న నిధినుండి ఆపత్రిక సంపాదకులు రు. 50 వేల విలువగల్ని రాష్ట్ర దేవాదాయ మంత్రికి ఈనెల 25న భద్రాచలంలో అందిచ్చారు. ఈ సమావేశానికి గవర్నర్ శ్రీ సవాన్ అధ్యక్షత వహించారు.



బేసిక్ విద్య పై నియమింపబడిన ప్రత్యేక కమిటి రిపోర్టు రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. వి. పట్టాభి రామారావుకు ఈ నెల 25న సమర్పించబడింది.

బలప్రయోగం ద్వారానైనా మటాడి పునరాక్రమణ

సమితిదళాలు పూనుకోవాలని రాజ్యసభలో ప్రధానినెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 27

"అవసరమైతే బలప్రయోగము ద్వారానైనా సమితిదళాలుమటాడా లేవును తిరిగి వశపర్చుకోవా"లని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఈవేళ రాజ్యసభలో ఇటీవలి కామన్వెల్తు ప్రధానుల సమావేశంపై ఒకప్రకటన చేస్తూ వక్కాణించారు.

"ఈవిషయంలో నాకు అణుమాత్రి మయినా అనుమానం లేదు. అక్కడ సురక్షితముగా అడుగుపెట్టడానికివీల్లే నప్పుడు మనంపైనికదళాలనుపంపుతూ వుండలేము" అని ఆయన విశదీకరిం చారు.

శ్రీ నెహ్రూ తన ప్రకటనలో దక్షిణాఫ్రికా నిరాయుధీకరణ ల పోస మున్నగు సమస్యలపై తన వెనుకటిభావాలనేపునరుద్ఘాటించారు

నిరాయుధీకరణ

నిరాయుధీకరణపై మాట్లాడుతూ సమితిఆధ్వర్యంలోనిరాయుధీకరణపై ఒక ఒప్పందానికి రావాలని, అన్ని దేశాల విశ్వాసాన్ని పొందినఒకప్రత్యేక సంఘం ఈ ఒప్పందాన్ని అమలుపరచా లని వివరించారు.

లావోస్ సమస్య

లావోస్ సమస్యను ప్రస్తావించి ఇది అత్యంత ప్రధానవిషయమనిరాబోయే కొద్దిరోజులలో అక్కడ జరిగే సంఘ టనల పైనే భారీఎత్తున యుద్ధం సంభ వించేదీ, శాంతిస్థాపన జరిగేదీ ఆధార పడి వుంటుందన్నారు. ఈసమస్య పరి ష్కారానికి బ్రిటన్ సూచించిన ప్రతి పాదనను అమెరికా బలపర్చడాన్ని ప్రస్తావించి, ఇది "నిర్మాణాత్మకమైన ప్రతిపాదన" అని, ఈ విషయంపై పై దేశాలతో రష్యా ఒక ఒప్పందానికి రాగలదని ఆయనఆశాభావాన్ని వ్యక్తం పరిచారు.

దక్షిణాఫ్రికా

కామన్‌వెల్తునుండి దక్షిణాఫ్రికా వైదొలగడాన్ని ప్రస్తావించి ఇందువల్ల కామన్వెల్తు మరింత బలపడగలదని అన్నారు.

జాతివివక్షం దక్షిణాఫ్రికాప్రభుత్వ అధికార విధానం అన్ని దేశాలలోను ఇటువంటి అవాంఛనీయ ఆచారాలను పేర్కొనవచ్చు. కాని అయా దేశాలు ఈ ఆచారాలను అంతమొందించడానికి కృషి చేస్తున్నాయి అయితే దక్షి ణాఫ్రికా ప్రభుత్వం ఈఅవాంఛనీయ ఆచారాన్ని రూపుమాపడానికి ప్రయ త్నించకపోగా అదే తమ విధానమని ప్రకటిస్తున్నది. ఈజాతివిద్వేషవిధానం ఎంత తీవ్రరూపం దాల్చిందంటే కామ న్వెల్తులో దక్షిణాఫ్రికాఅయినా సభ్య త్వం కలిగిఉండాలి లేదా మిగిలిన దేశా లయినా సభ్యత్వం కలిగి ఉండాలన్న పరిస్థితి ఏర్పడిందని శ్రీ నెహ్రూ స్పష్టీకరించారు.

కాంగోసమస్య

కాంగో సమస్యను గురించి మాట్లా డుతూ శ్రీ నెహ్రూ భద్రతామండలి తీర్మానాలు ఖచ్చితముగా అమలు జరి గేటట్టు చూడాలి.

బెల్జియన్ సైనిక దళాలు అక్కడ వుండటమే పరిస్థితి విషమించడానికి మూల కారణ. "కటాంగాప్రభుత్వం యావత్తూ బెల్జియం చెప్పుచేతులలో నడుస్తుందనడం అతిశయోక్తి కాదు" అన్నారు.

కాంగోనుండి బెల్జియంసిబ్బంది ఉప సంహరణజరుగాలంటూ కాంగోలో బెల్జి యం శిక్షణనిచ్చడానికి యూరప్, అమెరికాలోని బెల్జియం "మిత్ర రాజ్యాలు" ప్రత్యక్షముగానో, పరో క్షంగానో బలప్రయోగం దురదృష్టకర మన్నారు "కాంగోలో బెల్జియము సిబ్బంది ఉండటానికి వీల్లేదని అగ్ర రాజ్యాలుస్పష్టంచేస్తే వారెంతమాత్రం అక్కడ జైకాయించలేరు. దీనికయి సమితి కొంతప్రయత్నం చేస్తే దాని సభ్యులే విమర్శించారు. దేనితోఅసా రణ విషయం. భద్రతాసమితి తీర్మానాలు చేస్తూనేవుంటుంది. కాని ఏదోఒక అగ్రరాజ్యం అడిఅమలుజరుగ డంలో అవరోధాలు కల్పిస్తుంటుంది. ఈ బలహీనత తొలగిపోయేవరకు కాంగోలో జరిగే దేమీఉండదు" అని శ్రీ నెహ్రూ వివరించారు

— —

టోగో, మార్చి 27

లావోస్ రాజధాని వియంటేన్‌కు తీసుకొని వెళ్ళబడే 1 వేల పౌన్ల విలువగల బంగారం కె. ఎమ్. ఎమ్ డచ్ ఎయిర్ లైన్సు విమానం నుండి దొంగిలించ బడింది.

29 వరకు పేర్లు నిర్ధారితంకావచ్చు

రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఉభయపక్షాలు పూర్వ ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయని శ్రీ కృష్ణప్ప వివరణ

హైదరాబాదు, మార్చి 27

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో మరో నల్గురిని చేర్చుకొనుటకై జరుగుతున్నకృషి ఇంకా ఒకకొలికికి రాలేదు రాష్ట్రకాం గ్రెస్‌లోని ఉభయ వర్గాలను ఈ వ్యవహారంలో సమన్వయ పరచ డానికి ఇక్కడికి వచ్చిన కేంద్ర ఉపమంత్రి యం. వి. కృష్ణప్ప 29 మార్చి వరకు హైదరాబాదులో ఉంటారు. కావున అప్పటివరకు నల్గురు కొత్త మంత్రుల పేర్లు నిర్ధారింప బడవచ్చునని భావింప బడుతున్నది

కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి ఎమ్. వి. కృష్ణప్ప రాష్ట్ర మంత్రివర్గా నికి నల్గురు క్రొత్త సభ్యుల ఎంపిక చేయడంలో రాష్ట్రకాంగ్రెస్‌లోని ఇరు వర్గాలకు తోడ్పడటంలో నిమగ్నులై ఉన్నారు.

నేడు శ్రీ కృష్ణప్ప ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని పబ్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును ఇతర వాయకులను కలిశారు. రేపు గూడాపీరు రాష్ట్ర కాంగ్రెస్ వాయ కులతో సంప్రదిస్తారు.

నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వీరు ఉభయ వాయకు లతో తాము ఇంకా సంప్రదిస్తూనే ఉన్నామని ప్రస్తుతదశలో ఏమీ తెప్ప లేమని వ్యవహారం ఇంకా నిర్దుష్టమైన స్వరూపాన్ని దాల్చలేదని వివరించారు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్య వర్గం ఎన్నిక సందర్భంగా ఇరుపక్షాల వారు కుదుర్చుకొన్న ఒప్పందానికి కట్టుబడి ఉన్నారని తమకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు మార్చి 29 వరకు మంత్రి వర్గంలోనికి తీసుకొనే నల్గురిపేర్లు బహుశః నిర్ధారణకావచ్చు నన్న ఆశాభావాన్ని తెలిబుచ్చారు. (ఏ. ఎన్. ఎస్.)

మైసూర్ తాత్కాలిక గవర్నర్

న్యూఢిల్లీ, మార్చి 27

మైసూరు గవర్నర్ అయకాము రాజఅయర్ ఏప్రిల్ 10 నుండి 8 వారాలు విదేశాలకు వెళ్ళుతున్నం దున వారి స్థానే మంగళదాస్ మోహనదాస్ పక్వాసా మైసూరు గవర్నరుగా పనిచేస్తారని ప్రకటింప బడినది

— —

విద్యుచ్ఛక్తి రైలింజన్లు

న్యూఢిల్లీ, మార్చి 27

రైల్వేల విద్యుచ్ఛక్తితో నడిపే కార్యక్రమం తగు అభివృద్ధిలోలేకుండు వల్ల విదేశాలనుండి తెప్పించబడిన విద్యుచ్ఛక్తి రైలింజన్లు మూలకు పడి ఉన్నాయన్న సమాచారం పూర్తిగా నిజంకాదని ఈ కార్యక్రమం క్రొత్త మందకొడిగా నడుస్తున్నదని రైల్వే ఉపమంత్రి పానకాల్ భాస్ పేరుతో సభలో ఒప్పుకున్నారు.

భారతదేశ జనాభాలో 21.49 శాతం పెరుగుదల

తాత్కాలిక లెక్కలప్రకారం 4380 లక్షలున్నట్లు శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 27

భారత జనాభా 1961 తాత్కాలిక లెక్కల ప్రకారం 4380 లక్షలుందని నేడు లోక సభ, రాజ్యసభలందు దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి వెల్లడించారు.

గత పదిసంవత్సరాలలో 21 49 శాతం (21.97 శాతం పురుషులు, 21.21 శాతం స్త్రీలు) జనాభా పెరిగిందని శ్రీ శాస్త్రి తెలిపారు.

ఇంకా లెక్కలు కొనసాగుచున్న మణిపూర్, ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ నాగాప్రాంతము, సిక్కింలను విడిచి 1961 మార్చి తాత్కాలిక జనాభా లెక్కల ప్రకారం భారత దేశంలో 436,424,429గురు వున్నట్లు తేలింది. ఇందు 224,057,949 గురు పురుషులు, 211,466 491 గురు స్త్రీలు ఉన్నారు.

"పైన పేర్కొన్న ప్రాంతాల జనాభాను కూడ కలుపుకున్నచో మొత్తం జనాభా 4380 లక్షలు అవు తుందనడంలో సందేహంలేదు." అని శ్రీ శాస్త్రిగారు అన్నారు.

ఇదే ప్రాంత జనాభా 1951 లో 359,216 905 వుండింది. అందు పురు షుల సంఖ్య 182,871,429 స్త్రీల సంఖ్య 178, 79 681. జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రములో 1951 క్రీస్తుసంవత్స రమున జనాభా లెక్కలు సేకరించ బడనందున దేదో ఒక అంచనా యీ జనాభాలో తీసుకోబడింది.

ఆంధ్రప్రదేశ్, బిహార్, జమ్మూ మరియు కాశ్మీర్, ముంబాయి, మైసూర్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో దేశ సరాసరి అభివృద్ధికన్నా తక్కువే కాని గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, పశ్చిమబెంగాలు అందు సరాసరికన్నా అధిక శాతము వుంది.

1951 లో చదరపు మైలునకు 316 గురు వుండేవారు కాని 1961 లెక్కల ప్రకారం యీ సంఖ్య 384 కు పెరిగిం దని శ్రీ శాస్త్రి చెప్పారు.

లావోస్‌పై క్రుశ్చేవ్‌తో సంప్రదింపులు

మాస్కో, మార్చి 27

మాస్కోలోని భారత రాయబారి కె. పి. ఎస్ మీనన్ నేడు క్రెమ్లిన్‌లో సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌ను కలసి లావోస్ పరిస్థితిని చర్చించారు.

శ్రీ మీనన్ లావోస్ సమస్యపై భారత ప్రభుత్వ అభిప్రాయాన్ని క్రుశ్చేవ్‌కు తెలిపాడని తెలుస్తున్నది. వీరి సమావేశం 65 నిముషాలసేపు జరిగింది.

— —

శ్రీ కె. రామారావు కుటుంబానికి నష్టపరిహారం

న్యూఢిల్లీ, మార్చి 27

ఈమధ్య రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన ప్రఖ్యాత పత్రికా రచయిత శ్రీ కోటంరాజు రామారావు కుటుంబానికి నష్ట పరి హారాన్ని ఇచ్చే విషయము పూర్తి సానుభూతితో ప్రభుత్వము పరిశీలింప గలదని రైల్వేల మంత్రి శ్రీ జగ జీవన్‌రామ్ నేడు లోకసభలో తెలి పారు.

హరిజన కుటుంబాలకు బంజరు భూముల కేటాయింపు

యీమాసాంతమునకు పని పూర్తికానున్నట్లు చర్చకుసమాధానమిస్తూ ఉపముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 27

గ్రామీణ ప్రాంతాలందలి ప్రతి హరిజనకుటుంబానికి 5ఎక రాల మెట్ట లేక 2 1/2 ఎక రాల పల్లపు భూమిని ఉచితంగా ప్రత్యేకించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది

హరిజనులకు బంజరు భూముల పం పిణీ విషయమై చర్చకు సమాధాన మిస్తూ నేడు శాసనసభలో ఉపముఖ్య మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పైవిధ ముగా ప్రకటించారు. రాష్ట్రంలో అధి కార పక్షానికి, ప్రతిపక్షమునకు చెందిన 11 గురుహరిజనసభ్యులుపాల్గొన్నారు.

ప్రభుత్వం చేసిన పై నిర్ణయాన్ని అమలు పరచునపుడు కొన్ని సందర్భా లలో గయిరాన్ భూములను, ఇంత వరకు ప్రత్యేకించు చేయగూడని భూముల పట్టీలోనున్న చెరువుల ఆయ కట్టు భూములను, ప్రాజెక్టుల సమీప భూములను కూడ ప్రభుత్వం హరిజను లకు ప్రత్యేకించింది.

హరిజనులకు భూమిని ఉచితముగా పంపిణీ చేయు విషయములో రాజ కీయ బాధితుల కేటాయింపు ఆటంకం కలిగించలేదని. ఇంతవరకు కేటాయిం చిన భూమిలో 80 శాతమునకుపైగా హరిజనులకే దక్కిందని, యీమాసాం తమునకు కేటాయింపుపని పూర్తిచేయు టకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిం దని శ్రీ రంగారెడ్డి తెలిపారు.

ప్రభుత్వం బంజరు భూములను కేటాయించుటలో హరిజనులకుప్రత్యే కత ఇవ్వబడుట లేదని చర్చ సందర్భ ములో కొందరు సభ్యులు విమర్శిం చారు. ముందుముందు భూములను కేటాయించుటకు, యింతవరకు కేటా యించినవాటి విషయములో పరిశీలన జరుపుటకు ఒక సంఘాన్ని నియమిం చాలని సభ్యులు సూచించారు. భూములు ప్రత్యేకించబడిన రాజకీయ బాధితులు వాటిని సేద్యం చేయుట లేదని కొన్నిసందర్భాలలో అమ్ముట కూడ జరిగిందని, ప్రభుత్వ ఉత్తర్వు నుండి లాభంపొందినవారిలో నిజంగా భూములు దున్నేవారు లేరని, తమ పలుకుబడిని వినియోగించుకొని వారు భూములను పొందారని మరికొందరు ఆరోపించారు.

బంచరాయి భూములను ప్రత్యే కించి హరిజనులకు కేటాయించు టకు రాష్ట్రములో తగినంత బంజర్లు కలవని, కేటాయింపు పని పర్యవేక్షణచేయుటకు అన్నిపార్టీలతో కూడిన కమిటీలు రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిలందు యేర్పాటు చేయాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య (కమ్యూ) సూచిం చారు.

— —

లావోస్ వివాదం

సంప్రదింపులకు సోవియటు అంగీకారం?

మాస్కో, మార్చి 27

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ వార్తా పత్రిక ప్రావదా ప్రచురించిన ఒక వార్తలో లావోస్ వివాదంపై బ్రిటన్ తాజాగా చేసిన ప్రతిపాదనల ఆధారంగా సంప్రదింపుల ద్వారా ఒప్పందానికి రావడానికి సోవియట్ ప్రభుత్వము సిద్ధంగా వుందని తెలుపబడినది

— —

ప్యారిస్, మార్చి 27

అల్జీరియాకున్న యొక్క ప్రధాని భాగం వైపుగల ఇవైన్ వద్ద ఏప్రిల్ 7 వ తేదీన ఫ్రాన్సు మరియు అల్జీ రియా తాత్కాలిక ప్రభుత్వం సంప్ర దింపుల జరుపుటకు అంగీకరించింది.

ప్రభుత్వోద్యోగుల బాధ్యతలు గురుతర మైనవి

దేశపునర్ నిర్మాణంలో తమపాత్రను సక్రమంగా నిర్వహించాలని ఆర్థికమంత్రి సలహా

హైదరాబాదు, మార్చి 27

దేశ పునర్ నిర్మాణములో ప్రభుత్వోద్యోగుల బాధ్యతలు గురుతరమైనవని పరిపాలనా యంత్రాంగంలో ఉద్యోగుల పాత్ర కీలకమైనదని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ సంఘ వార్షికోత్సవపు రెండవ నాటి సభలో ప్రసంగిస్తూ ఆర్థిక మంత్రి మన సమా జము యొక్క పరిస్థితులు మరియు ప్రభుత్వము యొక్క పరిమితులు గుర్తెరిగి ప్రభుత్వోద్యోగులు తమ వాంఛితాల రూపొందించు కోవాల న్నారు. ప్రధాని నెహ్రూ నుడివిన టుల దేశము అత్యవసర స్థితిలో ఉన్న దని ఉద్యోగుల వేతనాల సమస్యను విశాల దృక్పథతో ఆలోచించాలని ప్రభుత్వోద్యోగులు వారి బాధ్యతల సక్రమంగా నిర్వహించాలని ప్రభు త్వం తనసాయశక్తులా కృషిచేయగల దని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. తెలంగాణా యొక్క పెన్షన్ రేట్లు బాగా ఉన్నాయని ఇవి ఆంధ్ర ఉద్యో గులకు గూడ వర్తింప చేయబడవచ్చు నన్నారు. ప్రభుత్వము ఉద్యోగులు సమాజపు రెండు అంగాలని అన్నంగా త్వరితగతిని దేశాభివృద్ధి సాధించా లని కోరారు. ప్రభుత్వము ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నదని సూచించారు. రాష్ట్ర ఎన్. జి. ఓ ల సంఘ ఉపాధ్యక్షులు మహ్మద్ యాకూబ్ ఆర్థిక మంత్రికి స్వాగ తము చెప్పారు.

ఈ సమావేశములో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం. పి. ఎస్ నూర ప్రసంగించారు.

శుభముహూర్తములకు, బన్నాలకు, పెండ్లిళ్ళకు, పండుగలకు
N.N CLOTH MERCHANT ESTD 1914
నీలకంఠం సర్పిములు
పిల్లు, చేనేత బట్టలకు మాత్రం.
సుల్తాన్ బజారు, హైదరాబాద్. ఆంధ్ర 4907

చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ

(వజీర్ సుల్తాన్ అండ్ సన్స్)

యొక్క సూపర్ వైజర్ జనాబ్ సర్దార్ సుల్తాన్ గారిట్లు తెలుపుచున్నారు.

సుమారు 16 సంవత్సరముల నుండి డాక్టర్ లుఖ్మాన్ నేత్ర పరీక్షా నిపుణుని రోగిగా ఉంటిని. 3, 4 సంవత్సరాలనుండి అవసరమైనపుడెల్ల నా కంటి పరీక్ష చేయించి వారి కాలానాలో వారి పర్యవేక్షణలోనే సిద్ధము చేయబడిన కంటి అద్దములు వాడుచున్నాను. అద్దములకు మేలు కలిగినట్లు అనుభవమువల్ల తెలిసినది. కాని గత సంవత్సరం నా స్నేహితుని సలహాపై హైద్రాబాద్ లోని వేరొక నేత్రపరీక్షకుని కంటిజోడు సిద్ధము చేయు వారినుండి జతజోడు చేయించి కష్టముగా ఇంతవరకు వాడుచుంటిని. కాని తుదకు రెండవసారి మన పురాతన నేత్ర పరీక్షకులు డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్‌తో వారిమోరూం "జనతా ఆప్టిమ్యన్" నిజాంసాహెబ్ రోడ్ కు పోవలసివచ్చినది. డాక్టర్ గారితో పరీక్షచేయించి వారిచ్చినఅద్దములు వాడగా ఏలాటి ఇబ్బందిలేక పని చేసుకోగలుగుచున్నాను. కావున నేను డాక్టర్ గారి కంటిపరీక్షా నిపుణత్వం మరియు వారికిగల అనుభవము విషయమై సాటిలేనివారని గంటా పథంగా చెప్పుటకు సంతసిస్తున్నాను. దేశపు ప్రఖ్యాత అనుభవముగల సివిల్ సర్జన్ మరియు ఉస్మానియా అనుపత్రి మాజీ సూపరింటెండెంట్ లుఖ్మాన్ గారి నుండి కంటిజోడు తీసుకొని వాడుచు లుఖ్మాన్ గారి ఫ్రాక్షన్ గది యొక్క ఏర్పాట్లు డాక్టర్ గారి ప్రావీణ్యతకు మచ్చుతునకయని డాక్టర్ పండిత్ గారి పత్రికా ప్రకటన చదువుచు నాకును వారే కంటి డాక్టర్ గదాయని సంతోషపడుచుందును. నిజానికి డాక్టర్ పండిత్ గారు తన అనుభవమువల్ల వ్రాసిన ప్రకారం అక్షరాల నిజము కావున పాటి ప్రజానీకమునకు నా సలహా ఏమనగా మీరు డాక్టర్ గారి అనుభవముతో లాభపడగలరు డాక్టర్ లుఖ్మాన్ గారి ఆయురారోగ్యాభివృద్ధిని కోరుచు నా అభిప్రాయమును ముగించుచున్నాను.

మొహమ్మద్ సర్దార్ సుల్తాన్
తేది. 1 జులై 1960

మీరును మీ నేత్ర పరీక్ష, కంటి లోపాలకు దేశపు ప్రఖ్యాత నేత్ర చికిత్సా నిపుణుని సలహా పొందండి.
(సంస్థ)

రాష్ట్రీవక్ఫ్ బోర్డు ప్రారంభోత్సవం

హైద్రాబాదు, మార్చి 27

సర్వ సాధారణంగా దేవాదాయ ధర్మాదాయ ఆస్తులు దుర్వినియోగం చేయబడ్డాయని ఆరోపణలు జరుగుతుంటాయి. కాబట్టి ఈ వక్ఫ్ బోర్డు సభ్యులు నిజాయితీగా పనిచేసి అటువంటి ఆరోపణలకు తావులేకుండా చెయ్యాలి అని ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య గత రాత్రి మాతనంగా ఏర్పాటు చేయబడిన ముస్లిం వక్ఫ్ బోర్డుకు ప్రారంభోత్సవం చేస్తూ ఉద్బోధించారు

రాష్ట్రానికంతటికీ సంబంధించేట్టుగా ఈ బోర్డు ఏర్పాటు చేయబడింది ఇదివరకు తెలంగాణాకు మాత్రమే ఇటువంటి బోర్డు ఉండేది. ఆంధ్ర ప్రాంతానికి అసలు లేనేలేదు.

ఈ బోర్డు సభ్యులుగా ఎన్నికైన వారిని ముఖ్యమంత్రి అభినందించి వారిపై అత్యంత పవిత్రమైన బాధ్యతలున్నాయన్నారు.

శ్రీమతి మసూమా బేగం మాట్లాడుతూ రాష్ట్రానికంతటికీ ఒకేబోర్డును ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్య అత్యంత హర్షదాయకమని, ఈ బోర్డు సమర్థవంతంగా పని చేయడానికి రాష్ట్రంలోని మతాన్యదీయులంతా సహకరించగలరని ఆశిస్తున్నామన్నారు.

ఈ బోర్డు సభ్యుడు శ్రీ కరీముల్లా ఖాన్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ఈ సందర్భంగా విందు ఏర్పాటు చేయబడింది.

ఈ సమావేశానికి హాజరైన వారిలో శ్రీ గోనులు మాజీ హోంమంత్రి గారు, కొండా లక్ష్మణ్, ఎ. వి. పాలు ప్రభృతులున్నారు

హి[illegible]

హైద్రాబాదు, మార్చి 21

[illegible] హిందీ విద్యార్థి సభ [illegible] ఏప్రిల్ 1 నుండి 9 వరకు [illegible] ప్రదర్శనమవుతుంది

[illegible]

[illegible] అసెంబ్లీలోనికి [illegible] సాయంత్రం 6 గంటలకు యిక్కడ రాజభవన్ లో జరుగుతుంది.

ప్లవ సం॥ చైత్ర శు॥ దశమీ పూర్తి
తేది 31. 1-94
శా.శ. 1854 మే: 4-41 వరకు
(శాలివాహన శకము: 7-1-1883)
28-3-1961 మంగళవారము

"రాజోచిత ధర్మంబుల యోజ విశదభంగిఁ జెప్పి తుజ్జ్వల విసర త్తేజోధన నారు సకల భూజన పరమ హిత ధర్మముం దెలుపు దయన్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

28 మార్చి 1961
మంగళ వారము

మన నదీజలాల సమస్యలు

కృష్ణా-గోదావరి నదీజలాల విషయమై ఆంధ్ర ప్రదేశుకు పొరుగు రాష్ట్రాలతో తీవ్ర అభిప్రాయ భేదాలు కలిగినవి. ఈ అభిప్రాయ భేదాల ఫలితముగా ఆంధ్రప్రదేశ్ ప్రాజక్టుల నిర్మాణమునకు ప్రతిబంధకము కలిగి, ఆలస్యము జరుగుచున్నది. నిజానికి మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు యీ విషయములో మిక్కిలి మొండిగా వ్యవహరించుట శోచనీయము. 1951 వ సంవత్సరములో యీ నదీజలాల పంపిణీ విషయమై అప్పటి మైసూరు, బొంబాయి, హైద్రాబాదు రాష్ట్రాలమధ్య ఒక ఒప్పందము కుదుర్చుకొనబడియుండెను. ఆ ఒప్పందానికి కట్టుపడి యుండవలసిన బాధ్యత యీనాడు ఆంధ్ర, మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలమీద కలదు. కాని యిందుకు విరుద్ధముగా మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు యీ సమస్యను పునఃపరిశీలించవలెననికోరుట మిక్కిలి అసమంజసము. ఆంధ్ర ప్రదేశ్ ప్రయోజనాలకు హానికలిగించు ఉద్దేశము యీ కోరిక వెనుక కనుపించుచున్నది. గోదావరీ నదీజలాల విషయమై యెటువంటి అభిప్రాయ భేదానికి అవకాశము లేదు. ఈ నదీజలాలు పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే వినియోగపడవలసియుండును.

ఏమైనప్పటికిని మైసూరు' మహారాష్ట్ర ప్రభుత్వాల ఆక్షేపణల కారణముగా కేంద్రప్రభుత్వ ప్రతినిధులైన నీటిపారుదల మంత్రులు యీవిషయమై మూడు రాష్ట్రాలమధ్య యేదో సర్దుబాటును గావించగలెనని ప్రయత్నించుచున్నారు. ఈ మూడు రాష్ట్రాల ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వ మంత్రులు జరిపిన సంప్రదింపులు ముగిసవి. ఈ సంప్రదింపుల ఫలితముగా కేంద్రము యేదో యొక పథకమును సిద్ధము చేసినట్లు తెలియుచున్నది. ఆ పథకము యొక్క వివరాలు యేమిటో తెలియవు, అందుచేత ఆలోచనీయమైన వ్యాఖ్యానము గావించుటకు అవకాశము లేదు. కాని ఒక్క సంగతి మాత్రము గట్టిగా చెప్పవచ్చును. ఆంధ్రప్రదేశ్ అవసరాలకు, ప్రయోజనాలకు భంగము కలిగించు పథకమును దేనినీ గూడ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము మరియు ప్రజలు అంగీకరించుట సాధ్యము కాదని నిస్సందేహముగా చెప్పవచ్చును. కేంద్ర ప్రభుత్వము యీ సత్యమును గమనించగలదని ఆశించుచున్నాము.

పత్రికలలో ప్రకటితమైన ఒక వార్త ప్రకారము తమ ప్రయోజనాలకు భంగము కలుగనంత మేరకు కృష్ణా-గోదావరీ నదీజలాల పంపకము విషయమై సర్దుబాటులు చేసికొనుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సుముఖముగా నున్నదని కేంద్రానికి తెలియజేసినట్లు తెలియుచున్నది. బహుశా మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపిన తరువాత కేంద్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యొక్క అభిప్రాయాలనుగూడ తెలుసుకొనవచ్చును. ఆంధ్ర ప్రదేశ్ అభిప్రాయాలలో దాపరికము యేమియును లేదు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగారు, పబ్లిక్ వర్క్సు మంత్రిగారు, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ్యులు, పత్రికలు యీ విషయమై బహు పర్యాయములు తమ అభిప్రాయాలను స్పష్టీకరించియున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఇప్పటివరకు కొన్ని ప్రాజక్టులను ప్రారంభించినది; మరికొన్ని ప్రాజక్టులను త్వరలోనే ప్రారంభించనున్నది. ఈ ప్రాజక్టులలో కృష్ణానదిమీద నాగార్జునసాగర్ నిర్మాణము యొక్క రెండవదశ, శ్రీశైలము జల విద్యుత్ ప్రాజక్టు, గోదావరి నది మీద పోచంపాడు ప్రాజక్టు మిక్కిలి ముఖ్యమైనవి. తెలంగాణకు ప్రాణాధారమైనది పోచంపాడు ప్రాజక్టు. దీనిని చాలకాలము క్రిందనే ప్రారంభించవలసి యుండెను. తుదకు రెండవప్రణాళిక కడపటి సంవత్సరమందైన యీ ప్రణాళిక ప్రారంభము కాగలదని ఆశించియుంటిమి కాని అట్లు జరుగలేదు. మూడవ ప్రణాళిక తొలి సంవత్సరములో నైనను పోచంపాడు ప్రాజక్టు నిర్మాణము ప్రారంభము కావలసియుండును. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యీ విషయమై గట్టిగా వ్యవహరించి పోచంపాడు ప్రాజక్టును ప్రారంభించవలసియుండును. ఈ ప్రాజక్టులకు కావలసిన నీరుపోగా మిగిలిన జలాలను పొరుగు రాష్ట్రాలు ఉపయోగించుకొనుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి యెటువంటి అభ్యంతరము ఉండజాలదు.

మే నెలలో అఖిలభారత ముదిరాజ్ కార్యకర్తల సభలు

డా. పంజాబ్ రావు దేశ్ ముఖ్ అధ్యక్షతన హైద్రాబాదులో

హైద్రాబాదు, మార్చి 27

అఖిలభారత ముదిరాజ్ కార్యకర్తల సమ్మేళనం కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి డా. పంజాబ్ రావు దేశ్ ముఖ్ అధ్యక్షతన యిక్కడ వచ్చే మే మాసంలో జరుగుతుంది. అఖిలభారత వెనుకబడ్డ తరగతులకు చెందిన కార్యకర్తల సదస్సు కూడా జరుగుతుంది.

కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ నాడార్, మైసూర్ మంత్రి శ్రీ రాచప్ప యింకా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వెయ్యిమంది ప్రముఖులు ప్రతినిధులుగా యీ కార్యక్రమాలకు హాజరవుతారని వారు ముఖ్యమైన సమస్యలకు సంబంధించిన తీర్మానాలను రూపొందించి వాటిని ఆమోదిస్తారని తెలుస్తున్నది.

అహ్వాన సంఘం మొన్న శ్రీ ఎన్. పోతన్న అధ్యక్షతన సమావేశమై మహాసభ యేర్పాటు చేయుటకు 8 ఉప సంఘాలను నియమించటం జరిగింది.

25 శాతానికిపైగా విద్యకై ప్రత్యేకింపు

బేసిక్ విద్యా ప్రత్యేక సంఘ సూచన

హైద్రాబాద్, మార్చి 27

రాష్ట్రప్రభుత్వం తనఖర్చులో 25 శాతమునకుపైగా విద్యకై యింకా చాలా సంవత్సరాలవరకు ప్రత్యేకించాల్సి యుంటుందనిప్రభుత్వంచే నియమింపబడిన బేసిక్ విద్య ప్రత్యేకసంఘం సూచించింది.

శ్రీ గోపాల్ రావు ఎక్బోటే (ఎం.ఎల్.ఏ) నాయకత్వమున యేర్పాటుచేసిన యీసంఘం రాష్ట్ర ప్రణాళికలందు ముందు ముందు మొత్తం ప్రణాళికాఖర్చులో 10శాతమునకు పైగా విద్యకు కేటాయించాలని సలహాయిచ్చింది.

అధికారులు, అనధికారులతో కూడిన ఒకచట్టబద్ధమైనబోర్డును బేసిక్ విద్యకై నియమించాలని ఆట్టిబోర్డుకు అనధికారి అధ్యక్షతవుండాలని, బోర్డు బేసిక్ విద్యా విషయంలో అన్నిఅధికారాలు కలిగివుండాలని కూడ ప్రత్యేక సంఘంసూచించింది

బేసిక్ విద్య వుద్దేశాలను తెలుసుకొనుటకు విద్యాశాఖ వున్నతాధికారులకు శిక్షణ నిర్వహింపబడాలని, ఉన్నతపాఠశాలలు జిల్లాపరిషత్తుల యొక్కయు మిగతా పాఠశాలలు పంచాయత్ సమితులయొక్కయు అధీనంలో వుండాలని పరీక్షా విధానంలో క్యుమిలేటివ్ రికార్డులు, మాస పరీక్షలు, వార్షికపరీక్షలకు వీలుకల్పించాలని, వార్షికఫలితాలు వీటిపైనే ఆధారపడి వుండాలని కమిటీ సూచించింది.

ప్రస్తుతమున్నఉన్నతపాఠశాలలలో మెరుగైన సెకండరీ విద్యాశిక్షణకై పోస్టు బేసిక్ పాఠశాలల, సకలార్థసాధకోన్నత పాఠశాలల విధానమును ప్రవేశపెట్టు విషయమై పరిశీలించుటకు ఒకప్రవీణుల సంఘాన్ని యేర్పాటు చేయాలని కమిటీ అభిప్రాయపడింది

అన్ని సీనియర్ బేసిక్ పాఠశాలలలో ఇంగ్లీషు నిర్బంధముగా 6వతరగతి నుండి బోధించాలని, 6వతరగతినుండి హిందీ ప్రవేశపెట్టాలని సూచనలందున్నది.

తృతీయ ప్రణాళికాంతమునకు నిర్బంధోచిత ప్రాథమిక విద్యకై పూర్తిగా శిక్షణపొందినవుపాధ్యాయులను లభింపచేయాలని కమిటీ సూచించింది.

బేసిక్ పాఠశాలలను స్థాపించుటకు ప్రభుత్వం ప్రణాళికను సిద్ధంచేసుకోవాలని, వుపాధ్యాయశిక్షణశాలలు కూడ ఆరంభించుటకు ఒక పథకముండాలని, ప్రిబేసిక్ విద్య పూర్తిగా ఉపాధ్యాయినులకే వదలాలని; అన్ని ప్రాథమిక పాఠశాలలను రెండేళ్లలో బేసిక్ పాఠశాలలలోకి మార్చాలని కూడ కమిటీ సిఫార్సుచేసింది.

విద్యాశాఖ సాంఘిక విద్యా విభాగం రద్దు

విద్యాశాఖ సాంఘికవిద్యావిభాగమును ఏప్రిల్ 1నుండి రద్దుపరుస్తూ విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులుజారీ చేశారు. ఉద్యోగులను తీసివేస్తూకూడ యీవుత్తర్వుతోపాటే మరోవుత్తర్వు జారీచేయబడింది

అవిభక్త హైద్రాబాద్ రాష్ట్రములో 1947లో ఒకప్రత్యేకాధికారిక్రింద పథకమునవిద్యాశాఖ ప్రారంభించబడింది అతర్వాత యీకార్యాలయం సాంఘిక విద్య సలహాదారు ఉద్యోగంతో కలుపబడి యీమధ్యే అదికూడ రద్దుచేయబడింది. 1967 సాంఘికవిద్యా కార్యకర్తల శిక్షణ పథకం ప్రారంభింపబడి వివిధ కేంద్రాలలో యిప్పటివరకు 1100 మందికి శిక్షణయీయబడింది. ఈమధ్య హైదరాబాదులో జరిగిన సాంఘికవిద్యా కార్యకర్తల సదస్సులో సాంఘికవిద్యకై ప్రత్యేకడైరెక్టరేట్‌నుయేర్పాటు చేయాలనికూడ కోరబడి యుండుట గమనించవలసినవిషయం.

పశ్చిమ పాకిస్తాన్ రాష్ట్రంలో కరాచి విలీనం

పాకిస్తాన్ గవర్నర్ల సమావేశంలో నిర్ణయము

ఢక్కా, మార్చి 27

పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ ఆయూబ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన పాకిస్తాన్ గవర్నర్ల రెండవరోజు సమావేశంలో కరాచీ విభాగాన్ని పశ్చిమ పాకిస్తాన్ రాష్ట్రంతో విలీనం చేయుటకు నిర్ణయంచేయబడినది.

1948లో రాజధానిని కరాచినుండి రావల్పిండికి మార్చినతర్వాత కరాచి పరిపాలన సక్రమంగా సాగలేదని అధికారవర్గాలు విడుదలచేయబడిన ఒక ప్రకటనలో పేర్కొనబడినది.

రాష్ట్ర పరిపాలనా బాధ్యతను ఒకరికి మాత్రమే అప్పజెప్పకున్నచో కరాచీ ప్రాంతమును సమర్థవంతంగా పరిపాలించుట సాధ్యం కాదని ఆప్రకటనలో పేర్కొనబడినది.

నగరంలో అవాంఛనీయ శక్తులపై పోలీసుల దాడి

హైదరాబాదు, మార్చి 27

నగర పోలీసు సిబ్బంది హైదరాబాదులో స్వైర విహారము చేస్తున్న దుండగులను రౌడీలను పట్టుకోడానికి విస్తృతంగా దాడి కార్యక్రమాన్ని బహుసమర్థతతో పొద్దుపోయేంతవరకు మొన్నటి రోజు నిర్వహించారు.

దాడిలో సిబ్బందితోపాటు పోలీసు డివిజనల్ అధికార్లు పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ టి. వి. రాజేశ్వర్, (శాంతి భద్రతలు) వైర్‌లెస్ సెట్లు అమర్చబడ్డ శకటంలోకూర్చొని అంట నగరాలలో తిరిగి అవాంఛనీయ శక్తులను పట్టుకోడానికి దాడిసాగించారు. ఈవిధంగా కొద్దిరోజులుగా దుష్టులను పట్టుకోడానికి వీరు కృషిచేస్తున్నారు.

ఈరహస్య నిఘావల్ల అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా వ్యాపారం జరిగే హోటళ్ల సమీపంలోని రోడ్ల మీద రిక్షావాలాలువ్యభిచారవృత్తితో బ్రతికే స్త్రీలను రిక్షాలలో యెక్కించుకొని త్రిప్పి ఆర్జించుకొంటూ మున్సిపల్ చట్టాలకు విరుద్ధంగా ప్రవర్తించేవారికి యిబ్బంది యేర్పడింది. పోలీసు సిబ్బంది అవలంబించిన ఈపద్ధతిదృష్ట్యా వారు యే వాహనాలనైనా అపి వాటిని పరీక్షించే అధికారాన్ని పొందివున్నారు.

మొన్నరాత్రి 12 గంటలు కొట్టే సరికల్లా పొద్దుపోయేంతవరకువ్యాపారము సాగించే హోటళ్ళను వాటి యజమానులు కట్టివేశారు

హైదరాబాదులోని యీతరగతికి చెందిన 8 హోటళ్ళను అనినీతికార్యకలాపాలకు దోహదంచేసే విధంగా గుర్తించి వాటిని చెప్పిన గడువులోపల అక్కడ జరిగే వ్యాపారాన్ని నిలుపుదలచేసి కట్టివేయని పక్షంలో లైసెన్సులను గడ్డువేయటము జరుగుతుందని పోలీసుశాఖ హెచ్చరికచేసింది. వీటిలో కొన్ని అక్రమ కార్యకలాపాలకే నిలయాలైవాయని దుష్టశక్తుల కాళ్ళియమిస్తున్నాయని వెల్లడైనది

వాటవల్లిలోని ఒక హోటల్‌ను సికింద్రాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ లియాకత్ అలీఖాన్ పోలీస్ ఇనస్పెక్టరు అబ్దుల్ ఖాదర్ ప్రభృతులు దాడిచేసి అక్కడకు వ్యభిచారవృత్తి చేయుటకు వచ్చివున్నముగ్గురుస్త్రీలను వ్యభిచార నిరోధచట్టం క్రింద అరెస్టు చేశారు. ఆసమయంలో ఆడవాళ్ళలో అక్కడవున్న యిద్దరు పురుషులను నిర్బంధంలోకి తీసుకోవటం జరిగింది

కాచేగూడాలోని సింబోలిఅడ్డ సమీపములో వ్యభిచార కార్యక్రమనిమిత్తం టాక్సీలో పోతున్న పురుషుని స్త్రీని సుల్తాన్‌బజారు డివిజన్‌కు చెందిన పోలీసు అసిస్టెంట్ కమిషనర్ అటకాయించి పట్టుకోవాడం జరిగింది. వారిని వార్ ప్రాంతంలో పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ పద్మారావు 8 మంది పడుపు కత్తెలను అరెస్టుచేశారు.

ఆరాత్రి రెండు గంటల వేళలో మహాబూబ్ కి మెహందీలోని వేశ్యలకు వారి కార్యక్రమాలను ఆపవలసిందని హెచ్చరించారు. అక్కడ అవ్యవహారాలు గతంలో తెల్లవారేంత వరకు సాగుతుండేవి.

అదే సమయంలో కొందరుపోలీసు అధికార్లు రోడ్డుపేవ్ మెంట్లపై పడుకొనే స్థోత్తవారిని లేవకొట్టే కార్యక్రమాన్ని సాగించారు. ఈప్రాంతాలలో పడుకొంటున్న వారిలో రౌడీలని అనుమానించబడ్డవారిని, బెదురు చూపులు చూచే కొత్తవ్యక్తులను, ఆచూకీ నిమిత్తం పోలీసు స్టేషన్‌కు పోలీసు సిబ్బంది తీసుకురావటం జరిగింది. ఈవిధంగా తరలించబడ్డవారు వంద మందికిపైగా వుంటారు. సీనియరు అధికారులు తెల్లవారుజాము 8 గంటల వరకు వివిధ ప్రాంతాలలో తిరగటం జరిగింది.

వందమంది రిక్షావాలాలు సైకిల్ వాలాలు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించినట్లు గుర్తించి వారిని పోలీసు అధికారులు హెచ్చరించివదలివేశారు. భారీ యెత్తున సాగినదాడి ఫలితంగా రాజధాని పౌరులు ప్రశాంత వాతావరణంలో నిద్రపోవడానికి వీలేర్పడింది.

ఆంధ్ర మున్సిపల్ స్థానిక సంస్థల కార్మికుల యూనియన్

హైద్రాబాదు, మార్చి 27

ఆంధ్ర మునిసిపల్ స్థానిక సంస్థలకు చెందిన జాతీయ కార్మిక సంఘ ప్రతినిధులు శ్రీ బి. జి. ఎం. ఏ. నరసింగరావు, ఎం. ఎల్. ఏ. శ్రీ సిరిపల్లి సత్యనారాయణ శ్రీ కాలబరిగి రామారావు, కోటగిరివీరయ్య, మైనంపాటి శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యను కలుసుకొని యిటీవల అందచేసిన ఒక మెమొరాండంలో కార్మికులు యెదుర్కొంటున్న యిబ్బందులను పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ పురపాలక సంస్థలలో మజ్దూర్లు, తోటమాలులు, దీపాలు వెలిగించేవారు తక్కువ జీతాల మీద పనిచేస్తున్నారని వివరించి వారికి కూడ కొత్త జీతాల స్కేళ్ళు వర్తించేటట్లు చూడవలసిందని ముఖ్యమంత్రిని ప్రతినిధులు మెమొరాండంలో కోరారు.

రేపాలలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి దేవాలయం

రేపాల గ్రామంలో వైజ్ఞానిక మహాసభలు

నల్లగొండ, మార్చి 27

రేపాల గ్రామంలో ఫిబ్రవరి 28వ తేదీనుండి వారంరోజులపాటు చాలా భారీయెత్తున వైజ్ఞానిక మహాసభలు, ప్రదర్శనలు జరిగాయి.

రేపాల-నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ తాలూకా మునగాల పరగణాలోని ఒకచిన్నగ్రామం. సూర్యాపేట-జగ్గయ్యపేట బస్సు మార్గంలో మాధవరంఅనే గ్రామానికి 2మైళ్లదూరంగా రోడ్డుదిగి వెళ్ళాలి. ఈ గ్రామానికి ఫర్లాంగుదూరములో ఒక పెద్ద గుట్ట, గుట్ట పైభాగంలో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం క్రింది భాగంలో శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయం వున్నాయి. పైదేవాలయం బలరాముడి కాలంలో ప్రతిష్ఠ జరిగిందనిప్రతీతి. గుట్టచుట్టూ చక్కని వాతావరణం, చల్లనిగాలి, ఎప్పుడూ నీరుఎండని కోనేరు, చుట్టూపాలాలు, తోటలు, క్రింది భాగాన పెద్దపెద్ద వృక్షాలు, దగ్గరలోనే మరొక పెద్ద కోనేరు. ఈ విధంగా ప్రశాంతమైన వాతావరణంలో ఈ దేవాలయాలు వెలిసినట్టు తోస్తుంది.

క్రింది భాగాన వున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి చుట్టుప్రక్కలవారికి ఇలవేలుపు ప్రతిసంవత్సరం ఫాల్గుణ శుద్ధదశమినుండి బహుళ పంచమి వరకు పదిరోజులపాటు స్వామివారి ఉత్సవాలు జరుగుతుంటాయి.

మునగాలపరగణా జమీగా వున్నన్నిరోజులు నడిగూడెం రాజాగారు ఈ ఉత్సవ కార్యక్రమాలను జరిపిస్తూ వుండేవారు. వారు దేవాలయాన్ని కూడా రాతితో చాలా విశాలంగా, కట్టుదిట్టంగా నిర్మించారు. ఏప్రైస్కూలోఆరోగ్య కేంద్రమోనిర్వహించడానికి తగినన్ని గదులూ, ఇతర వసతి సౌకర్యాలూ ఇక్కడున్నాయి.

జమీలు రద్దయ్యాక రాజాగారు ఈ దేవాలయాలకు ధర్మకర్తగా మాత్రమే వ్యవహరిస్తూ ఉత్సవ కార్యక్రమభారాన్ని తామరాతామ తగ్గించుకున్నారు వేలాది యాత్రికులు వచ్చే ఈఉత్సవాలను ఆపడం ఇష్టం లేక రేపాలగ్రామస్తులే ఏ సంవత్సరానికా సంవత్సరం ఒక కమిటీగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూవున్నారు. ఈ కార్యక్రమానికి ధర్మకర్తగారు ప్రతి సంవత్సరం స్వామివారిభూములనుండి వచ్చేఆదాయంతో రూ. 250.లు ఇస్తూ వస్తున్నారు. వేల రూపాయలు ఖర్చయ్యే మిగతా డబ్బును గ్రామస్తులు విరాళంగా పోగుచేసి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

ఉత్సవాలకు పది రోజులూ హాజరయ్యే ప్రజలకు వినోద, విజ్ఞానాలను చేకూర్చాలనే ఉద్దేశ్యంతో స్థానిక "గ్రామవెలుగు" సమాజంవారు ఆ ఉత్సవాలకు వైజ్ఞానికమహాసభలుప్రదర్శనల కార్యక్రమాన్ని తోడించారు.

1953లో మొదటిసారిగా ఈ కార్యక్రమంఒకరోజుమాత్రమే జరుపబడింది. ప్రముఖులను ఆహ్వానించి వివిధ విషయాలపై ఉపన్యాసాలు, ప్రదర్శనలు (నాటకాలు, బుర్రకథలు, నృత్యాలు, పల్లెపాటలు సంగీత కార్యక్రమాలు మొదలైనవి) ఇవ్వడం, ఇప్పించడం ఈసమాజం యొక్క లక్ష్యం.

"గ్రామ వెలుగు" సమాజమనేది స్థానిక కూలి, రైతు, మధ్యతరగతి యువకులతో కూడిన సంస్థ ఇది ఒక వాటకసమాజాన్ని, గ్రంథాలయాన్ని, గ్రామసమస్యలకు సంబంధించిన ఇతర కార్యక్రమాలనూ నిర్వహిస్తూవున్నది దాదాపు 50-60 మంది ఈ సమాజంలో సభ్యులుగా వున్నారు. దాదాపు ప్రతి పర్వ దినానికీ, పండుగకూ ఒకప్రదర్శనను ఇస్తూవుంటారు గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారు. అంతా చందాలుకట్టి కట్టించి సుమారు 60కిపైగా పత్రికలు తెప్పిస్తున్నారు. వీరి కృషికి గ్రామస్తులూ, చుట్టుప్రక్కలవారూ, ఇతర పెద్దలూ తగు ప్రోత్సాహం యిస్తున్నారు. ఈఉత్సాహంతోనే ఈసమాజంవారు 1953 లో ఉత్సవాల్లో మొదటిసారిగా ఒక్కరోజు మాత్రమే ప్రారంభించిన వైజ్ఞానిక మహాసభలు, ప్రదర్శనల కార్యక్రమాన్ని 1956లో 2రోజులు, 1930 లో 5 రోజులు, ఈ సంవత్సరం వారం రోజులూ నిర్వహించారు.

ఈసంవత్సరం నాటకాలు, రాజకీయాలు, ప్రణాళికలు, వ్యవసాయ పశుపెంపకం, వికేంద్రీకరణ, ప్రభుత్వం. ప్రజలు, వ్యక్తి సౌశీల్యం మొదలైన అనేక విషయాలపై ఆయారంగాలలో ప్రముఖులైన వారి ఉపన్యాసాలు ఏర్పాటు చేయించారు.

ముఖ్యంగా ఈ సంవత్సరం కార్య క్రమాల్లో ప్రముఖ సినీ నటుడు శ్రీ కాంతారావు ధ్వని అనుకరణ ప్రముఖుడు శ్రీ వేణు మాధవ్, మిర్యాలగూడెము రెవెన్యూ డివిజనలు అధికారి శ్రీ కె.వి. భూపాలరావు, నల్లగొండజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. యస్. రెడ్డి, శాసనసభ్యుడు శ్రీ యం.యస్. రాజలింగం, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ పి.వి. నరసింహారెడ్డి మొదలైనవారు పాల్గొని తమ ఉపన్యాసాల ద్వారా ప్రజలకనేక విషయాలను వెల్లడించి కార్యక్రమాలకు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చారు. ఇక నాట్యసంఘం (హైదరాబాదు) నిర్వాహక కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. కృష్ణ 1958నుండి ప్రతిసంవత్సరం ఈ కార్యక్రమాల్లో పాల్గొంటూ యువకులకు అన్నివిధాలా చేయూత నిస్తున్నారు. చుట్టుప్రక్కలనున్న నాటక సమాజాలవారు దాదాపు 15-16 నాటకాలు ప్రదర్శన లిచ్చారు.

అందులోనూ ఈసంవత్సరం వ్యవసాయ, పశు పెంపక విషయాల్లో చుట్టుపక్క రైతుల స్వానుభవాలను చెప్పించడంద్వారా రైతులోకానికి ఈ కార్యక్రమాలపట్లకుతూహలం పెరిగింది

ఈసంవత్సరం జిల్లా ఆరోగ్య శాఖవారు ఎంతో క్రమపడి అందమైన స్టాలును ఏర్పాటుచేసి ప్రజల ప్రశంసలందుకొన్నారు. నిరుటినుండి పబ్లిసిటీ శాఖవారు తమచిత్రాలను ప్రదర్శించి ప్రజలకు వినోద విజ్ఞానాలను చేకూర్చుతున్నారు

ఆలిండియా రేడియో హైదరాబాదు కేంద్రంవారు ప్రచారార్థం ఒకరోజు కార్యక్రమాన్ని రికార్డుచేశారు.

ఈ కార్యక్రమాల సందర్భంలోనే హైదరాబాదునుండి విద్యుచ్ఛక్తి శాఖవారు పిల్చేసి విద్యుచ్ఛక్తి లేకపోవడం వల్ల ఇలాంటి కార్యక్రమాలు జరగడంలోవుండేయిబ్బందులనూ, రైతులు మోటలతోపడేఇవ్వట్లనూ తిలకించారు

ఈ కార్యక్రమాల కయ్యే ఖారీఖర్చును చూసి ధర్మకర్తగారు కూడా ఈసంవత్సరం మరో రు.250 లను అదనంగా మంజూరుచేసి తోడ్పడ్డారు.

ఈవిధంగా స్థానికులు ఇతర పెద్దలందరి సహకారంతో ఫిబ్రవరి28నుండి వారంరోజుల పాటు వైజ్ఞానిక మహాసభలు, ప్రదర్శనలు దిగ్విజయంగా జరిగాయి.

ఈ కార్యక్రమాలన్నింటికీ ప్రవేశం ఉచితం గనుక ప్రజలుప్రతిరోజూ వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నడూ రానంతజనం ఈ సంవత్సరం వచ్చారు.

రవాణా సౌకర్యాలు, ఇతర వసతులులేని మారుమూల నున్న ఈ గ్రామాలకు అనేకమంది ప్రముఖులు ఎన్నో శ్రమలుకోర్చి కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేయడం ప్రజలకెంతో ఆనందాన్ని కల

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, మార్చి 27
(క్వింటల్ ధరలు)

వానకరాంబు	56-00 59-00
గడ్డలు	50-00 58-00
పాలకూరలు	56-00 58-00
24 నంబర్లు	64-00 66-00
బంగారుతీగెలు	67-00 71-00
సుక్కలు	58-00 59-00
గొప్పెయ్యం	48-00 51-00
మునుమనియ్యం	59-00 60-00
దొడ్డుబియ్యం	53-00 54-50
మేలురకం కొ.	56-00 58-50
పాంబర్లు	67-00 71-00
కొత్త పాంబర్లు	62-00 66-00
మూకలు	80-00 42-00
పకరగల్ సాం. పాం	74-50 75-00
బిస్కి గోధుమలు	56-00 60-00
తున్నలు	54-00 56-00
కందులు పెద్దవి	42-50 44-00
కందులు చిన్నవి	87-00 89-00
మునుములు	52.50 55-00
పెసగలు	44 00 45.50
శెల్లం కొ.	27-00 34 00
పెసర్లు కొ.	54-00 56-00
తెల్ల తొన్నలు	36 50 39-00
ప. తొన్నలు	31-00 33-50
మిరపకాయలు	89-00 185-00
వసువు	87-00 90-00
ఉల్లిగడ్డ కొ.	11-00 15-00
చింతపండు కొ.	80-00 80-00
నల్ల వులువలు	82-00 82.50
తెల్లనువ్వులు	155-00 170-00
నద్దలు	42.00 42 50
పెద్ద కందిపప్పు	55-00 56-00
చిన్న కందిపప్పు	51-00 52-00
శెనగపప్పు	57-00 58-00
పెసరపప్పు	75-00 76-00
మినుపపప్పు	70-00 72-00
ఆముదాలు	65-00 66-50
లంకపిండి	45-00 46-00
ఇలాతిదాన చి. 18	85-00 88-00
యెర్రనువ్వులు	180-00 185-00
యెర్ర బొబ్బర్లు	52-00 53-00
అల్లం	50-00 60-00
యెల్లిగడ్డ	32.00 55-00
పల్కునూనె	280-00
ధనియాలు	90 00 98-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

బందిపోటు దొంగలచే ఇద్దరి హత్య

షాహాజహాన్‌పూర్, మార్చి 27

షాహాజహాన్‌పూర్ జిల్లా మసంద్ మండ్ జలాల్‌నగర్‌లో గత శుక్రవారం ఇద్దరు కాల్చి చంపబడినారు. బందిపోటు దొంగల ముఠా ఒకటి దోపిడి ప్రారంభించగా ఇంటివాళ్ళు ప్రతిఘటించారని దాని పై వారు తుపాకీలతో ఇద్దరిని కాల్చి చంపారని తెలుస్తున్నది.

బస్తర్ మాజీ మహారాజా కేసు విచారణ

భోపాల్, మార్చి 27

పదవీభ్రష్టం చేయబడిన బస్తర్ మహారాజా ప్రవీణ చంద్ర భంజ్‌దేవ్ కేసు విచారణ ఈ నెల 28 న జబల్‌పూర్‌లో ప్రారంభమవుతుంది.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు

ఫోన్ నం. 4990.

హైదరాబాద్ మార్చి 27

బంగారం	141 50
ఆర్నోక్ చీపులు	141-50
సవరన్	94-00
వెండి 100 తు.	138-00
చిల్లర	2-44

అత్యంత స్వల్ప ధరలో అత్యధిక ఫలము



అత్యధిక జనాదరణను పొందిన ఉషావారి మాడెల్సు వరుసపరంపరలో ముఖ్యముగా చక్కటి ప్రదర్శనకు, తక్కువ ధరకు ఇది పేర్కొనదగినది. అందముగా కోణములు లేని డిజైను, తక్కువ కరెంటు ఖర్చు వల్ల, ఈ మాడెలునందు డబ్బు వెచ్చించుట నిస్సంశయంగా మంచి అదే కాక, వాయిదాల పద్ధతి మీద గూడా దీనిని కొనవచ్చును.

ఉషా దీలక్సు 12" టేబిలు సంకాలు ఏ.సీ. ఆసిలేటింగు.

రూ. 65/- మాత్రమే
ఎక్సైజు డ్యూటీ తదితర ప్రాంతీయ పన్నులు అదనము

ఉషా

నేడు అమ్మబడు అత్యధిక జనాదరణీయమైన పంకా

జే ఇంజనీరింగ్ వర్క్స్, లిమిటెడ్ కలకత్తా—31.

ఏజంట్లు:
(1) ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ (ప్రయివేట్) లిమిటెడ్., సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్.
(2) మెసర్స్: నథూలాల్ జి, 67-ఎ. శాస్త్రిపురిరోడ్, సికింద్రాబాద్.

నేడే చూడండి. నేడే చూడండి.

వీరసామ్రాజ్యం

పై జయంతిమాల, పద్మజాదేవి, S. V. రంగారావు, జెమినీగణేశన్.

కమల్ — హైదరాబాదు
ప్యారడైజ్ — సికింద్రాబాదు

నేడు 2 ఆటలు: 6-15, 9-30.
—నవయుగ విడుదల.

4 వ సంయుక్త వారము
సాధనా ఫిల్మ్స్ వారి

వీరాధివీరుడు

తా: సావిత్రి, శివాజీగణేశన్, పండరీబాయ్, పద్మిని, ప్రియదర్శిని.

ప్రభాత్ — హైదరాబాద్.
చిత్రా — సికింద్రాబాద్
లక్ష్మి — వరంగల్

వర్తిరోజు 2 ఆటలు: 6-30, 9-30.

(KRISHNA) —వాణి ఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

జెమినీవారి

ఘుంఘట్

(హిందీ)

నిర్మాత, దర్శకుడు. రామానంద్ సాగర్. సంగీతం. రవి.

తా: వీనారాయ్, ఆషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయలాల్, మినో ముంతాజ్.

బసంత్ — హైదరాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్ వద్ద) ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

అజంతా — సికింద్రాబాద్ ఆటలు: 6-30, 9 30

బసంత్ టాకీస్‌లో ప్రతిరోజు ఉ॥ 10-0 నుండి 12-0 గం॥ మధ్యన, ఆటల సమయములలో ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Bahar)

ఆఖరి 3 రోజులు మాత్రమే
శ్రీ రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీ వారి

ఉషా పరిణయం

రాయల్ — హైదరాబాద్
నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-3
రాజేశ్వర్ — సికింద్రాబాద్
నేడు 2 ఆటలు: 6-00, 9-30.
మార్కండేయ- వరంగల్
—ఈస్టుఇండియా విడుదల.

(Trupix)

23 వ సంయుక్త వారము
ఎస్.ఎ.టి. వారి

సీతారామ కళ్యాణమ్

(తెలుగు)

రహత్ — రీగల్
ముషీరాబాద్. హైదరాబాద్.
2 ఆటలు: 5-45, 9-30.
మరియు
నాగేశ్వర్ - కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట
దిల్‌షుక్ - నిజామాబాద్
—ఈస్టు ఇండియా విడుదల.

(Trupix)

బొంబాయి నగర ఎన్నికల్లో కాంగ్రెసుకు మెజార్టీ

బొంబాయి, మార్చి 27

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికలందు మొత్తము 131 సీట్లకు 60 సీట్లు గెలుచుకొని కాంగ్రెస్ పార్టీ ఏకైక మెజార్టీ పక్షముగా ఏర్పడింది.

కమ్యూనిస్టులు, రిపబ్లికన్లు, ఇతర పక్షాలు కలిసి ఏర్పాటైన సంయుక్త మహారాష్ట్ర పరిషత్తుకు 34 స్థానాలు లభించాయి. ఈ పరిషత్తుకు కార్పొరేషన్‌లో రెండవ మెజార్టీ పార్టీస్థానం దొరికింది. సమితి అభ్యర్థులుగా గెలిచిన కమ్యూనిస్టులు 16 గురు.

ప్రజాసోషలిస్టుపార్టీ 19 స్థానాలు గెలుచుకుంది. ఇతర పక్షాలు గెలుచుకున్న స్థానాలు ఇవి: స్వతంత్రులు 10, ముస్లింలీగ్ 4, జనసంఘం 3, రిపబ్లికన్ 3.

అధికార పూర్వకముగా ఫలితాలు రేపు వెల్లడించబడుతాయి. మునిసిపల్ రవాణా విద్యుచ్ఛక్తి సర్వీసులకు చెందిన బి. ఇ. ఇస్. టి. కమిటీ అధ్యక్షుడు చిరకాలముగా కార్పొరేటరుగా ఉంటున్న కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. బి. మహాశబ్దే ఓడిపోవడము ఆశ్చర్యము కలిగించింది. కాంగ్రెసు పార్టీ 120 సీట్లకు పోటీచేసింది. బొంబాయి ప్రస్తుత మేయర్ శ్రీ వి.ఎన్. దేశాయి, మాజీమేయర్ శ్రీ ఎస్. ఎస్. మిరాజ్‌కర్‌లు యిద్దరూ గెలిచారు. పి. ఎస్. పి. 47 సీట్లకు, జనసంఘం 29 సీట్లకు పోటీ చేశాయి.

వర్లి ప్రాంతములో ఒక స్వతంత్ర అభ్యర్థికి కత్తిపోట్లు సంభవించాయి. ఇది తప్ప ఇక వేరే అవాంఛనీయ సంఘటన ఏమీ లేకుండా నిన్న బొంబాయి సివిక్ ఎన్నికలు ప్రశాంతముగానే గడిచాయి. మొత్తము 288 పోలింగ్ స్టేషన్లలోను 15000 మంది మునిసిపల్ - ప్రభుత్వ సిబ్బంది పని చేశారు.

లావోస్‌పై చర్చలకు రష్యా జవాబు

అనుకూలముగా లేనిచో సమష్టిచర్యకు డీన్ రస్క్ పట్టుదల

బాంగ్‌కాక్, మార్చి 27

లావోస్ విషయములో చర్చలకు రష్యా నిరాకరించినచో తీసుకోవలసిన సమష్టి సీటో సైనిక చర్య విషయమై నేటి సీటోసమావేశములో అమెరికా విదేశీయాంగ కార్యదర్శి శ్రీ డీన్ రస్క్ ఖచ్చితముగా చెప్పనున్నట్లు సీటో వర్గాలద్వారా తెలిసింది.

రాజకీయరీత్యా సమస్యా పరిష్కారము కావాలని యింకా ఇంగ్లాండు పట్టుపట్టినా ఏదో ఒక పంథా ననుసరించగలదనికూడ తెలిసింది. థిరస్క్, బ్రిటన్ విదేశీయాంగ కార్యదర్శి లార్డుహోమ్ యీ సమావేశములో మాట్లాడనున్నారు.

ప్రెసిడెంట్ కెనడీ, హెరాల్డ్ మాక్మిలన్ నిన్న అత్యవసరముగా సమావేశమై పై విషయాన్ని గురించి చర్చించారు.

లావోస్ విషయమై రష్యా సమాధానాన్ని అందజేయుటకు సోవియటు విదేశీయాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో నేడు కెన్నెడీని కలుస్తారట.

మధుమేహ వ్యాధి చికిత్స

యోగపరిశోధన కేంద్రానికి 40 వేలు మంజూరీ

న్యూఢిల్లీ, మార్చి 27

మధుమేహ వ్యాధిక చికిత్స జరిపేందుకు ఏర్పాటు చేస్తున్న యోగపరిశోధన చికిత్సా కేంద్రానికి భారత ప్రభుత్వము 40 వేలు మంజూరు చేసింది. యీ కేంద్రాన్ని జైపూర్‌కు చెందిన గాంధీనగర్ ప్రకృతి చికిత్సాలయములు ఏర్పాటు చేస్తారు. అని కేంద్ర ఆరోగ్యమంత్రి కర్మార్కర్ ఈవేళ లోకసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

ఈ కేంద్రమువల్ల లభించే ఫలితాలబట్టి మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేసే విషయము పరిశీలించబడుతుందని కూడా ఆయనన్నారు.

ఆరోగ్యశాఖ డైరెక్టొరేట్ జనరల్ విభాగములో ఉన్నతస్థాయి కేంద్ర ఆరోగ్య పరిశోధక సంఘం ఏర్పాటు చేయబడుతుందని ఆయన మరో ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

సౌవన్న ఫౌమాకు బ్రిటన్ ఆహ్వానం

లండన్, మార్చి 27

వ్యక్తిగత హోదాతో లండన్ సందర్శించవలసినదిగా లావోస్ మాజీ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమాను బ్రిటిష్ ప్రభుత్వం ఆహ్వానించింది. ఆయన ఇందుకు అంగీకరించారు.

శ్రీ ఫౌమా బహుశా మార్చి 30, 31 వ తేదీలలో లండన్ సందర్శించగలరని విశ్వసనీయవర్గాలద్వారా తెలుసున్నది

శ్రీసీతారామ కల్యాణ మహోత్సవాల సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యుడు 10 సంవత్సరాల బాలుడు చిరంజీవి మొలుగుబాల సుభాష్‌రావు చారి అనేక ప్రదేశాల్లో హరికథా కాలక్షేపములు జరిపి ప్రముఖుల ప్రశంసల నందుకొంటున్నాడు ఈపిల్లవాడు సికిందరాబాద్, సెకండ్‌బజారు, రిజిమిట్ బజార్, చిక్కడపల్లి, ఆర్. టి. సి. కాలనీ, తోపులబట్టీల్లో హరికథలు చెప్పివున్నాడు.

మార్చి 30 వ తేదీన లాలగూడ రామ్ మందిరం, ఏప్రిల్ 1, 2, 3, తేదీల్లో లాల్‌దర్వాజా, జాంబాగ్, పికెట్లలో హరికథలు చెబుతాడు.

రాజకీయాలనుండి డా॥ మెహతాబ్ విరమణ?

కలకత్తా, మార్చి 27

ఒరిస్సా కాంగ్రెస్ పార్టీ నాయకత్వము నుండి తాను వైదొలగ నిశ్చయించుకున్నానని ఒరిస్సామాజీముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ ఢిల్లీకి వెడుతూ నిన్న ఇక్కడ వెల్లడించారు.

డాక్టర్ మెహతాబ్ తన శేష జీవితాన్ని పత్రికావ్యాసంగం తదితర సాహిత్య విభాగాలలో గడపదలచారని, వచ్చే ఎన్నికలలో ఆయన పోటీ చేయరని తెలుస్తున్నది.

"ప్రజాస్వామ్యంలో ప్రతి వ్యక్తి ప్రజాభిప్రాయానికి తల ఒగ్గవలసిందే. దృఢమైన అల్ప సంఖ్యాక వర్గానికి కూడా మనంఅవకాశమివ్వాలి ఇటువంటి విషయాల్లో తుదినిర్ణయ కర్తలు ప్రజలే" అని ఆయన చెప్పారు.

డాక్టర్ మెహతాబ్ మార్చి 28 న ఇక్కడ నుండి ఢిల్లీ వెడతారు.

.....

భారతదేశంమీదికి మిడుతలదండు మళ్ళీ వచ్చే సూచనలు

లండన్, మార్చి 27

ఇండియా, ఈశాన్య ఆఫ్రికా, సిరియా, ఇరాన్, పశ్చిమ పాకిస్తాన్, వీలునుబట్టి టర్కీ, అఫ్ఘనిస్తాన్ ప్రాంతాలకు మిడుతలదండువిస్తృతమయ్యే ప్రమాదమేర్పడవచ్చునని మిడుతల నిరోధ పరిశోధక కేంద్రం హెచ్చరిక చేసింది.

మిడుతల దండు సంఖ్య ఇప్పటికే అరేబియా మధ్య ఉత్తరప్రాంతాలందు ఇరాన్‌లోను పెరిగిందని, ఇది యిప్రాయిల్, జోర్డాన్, యిరాక్, సిరియా ప్రాంతములకు (అరబ్ రిపబ్లిక్)లకు తర్వాత టర్కీ, అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌లకు విస్తరించవచ్చునని కేంద్రం చేసిన హెచ్చరికలో పేర్కొన్నది.

మే మాసం తర్వాత చిన్న విగాకని వించే మిడుతల దండు అరేబియా, ఉత్తర, మధ్య ప్రాచ్యం, ఇరాన్, పెహరాన్, పాకిస్తాన్, ఉత్తరభారత దేశములనుంచి రావచ్చునని కేంద్రం వెల్లడించింది.

విద్యుచ్ఛక్తిశాఖసిబ్బందిసంఘ నూతన కార్యవర్గం

హైదరాబాదు, మార్చి 27

ఇటీవల జరిగిన విద్యుచ్ఛక్తి శాఖ కార్మిక సంఘ వార్షిక సర్వసభ్యసమావేశంలో 1961 - 62 సంవత్సరానికి సంస్థ యీ క్రిందివారితో కొత్తకార్యవర్గాన్ని ఎన్నుకోవటం జరిగింది. అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు బి. ఎస్. మహాదేవసింగ్, జి. రాజయ్య కార్యదర్శి సహాయ కార్యదర్శులు శ్రీయుతులు ఎం గోవిందాచారి, అబ్దుల్ రసూల్, ఎం ఏ. ఖాదర్, మహ్మద్ యూసఫ్, నిర్యాహక, ప్రచారక కార్యదర్శులు, కోశాధికారి శ్రీయుతులు అజాంఅలి, ఏ ఏ దాస్, వి బంగారయ్య, డి. అహ్మోజీరావు, కె. నారాయణ్ ప్రభృతులు కార్యవర్గమునకు ఎన్నికయినారు. ఇంకా 17 మందిని సభ్యులుగా ఎన్నుకోవటం జరిగింది

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

బుధవారం, మార్చి 29

(476 మీ. (640 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7.00 తె-వా, 7-15 సాత్తూర్ ఎజి సుబ్రహ్మణ్యం, 7 45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్తానీ సంగీతశిక్షణ 8 45 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం. 1-30 ఆర్.జి. హోనావర్ 1-50 తె. వా. 2-00 పన్నాలాల్ ఘోష్, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బిరవళి. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 శరత్ చంద్ర కేపాత్ర ప్రసంగము (హిందీ), 7-30 రేడియో వార్తావాహిని, 7.40 విరామ సంగీతం, 7-45 చివరిమాట చెప్పేలం: దేశమును ప్రేమించుమన్నాన్ చర్చ, 7-55 విరామ సంగీతం, 8-00 నాటిక (విజయవాడనుండి రిలే), 8-30 పుస్తక విమర్శ, 8-45 ఆర్.జి హోనావర్: ఖయాల్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయపథకం (ఢిల్లీనుండి రిలే), 9-50 సుగమ్‌సంగీత్, 10-00 ఆర్ జి. హోనావర్: ఖయాల్ బసంత్ 10-15 రవిశంకర్: సితార్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

60.6 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 క్లారినెట్: నిలయవిద్వాంసుడు 2-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7.30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆ వా, 9-15 సంగీతనాటకగీతాలు. 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం ప్రసార విశేషాలు. 6-40 భక్తి రంజని, (హైదరాబాదు నుండి రిలే) 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 మహిళా సమాజం, (హైదరాబాద్ నుండి రిలే), 1-30 కె. అంబుజవల్లి: వీణ, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6 00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 "రేడియో వార్తావాహిని" (హైదరాబాద్ నుండి రిలే) 7.40 లలిత సంగీతం, టి. పూర్ణచంద్రరావు. 8-00 నంబెట గురవరాజు, నాటిక, రచన: పైడిపాటి సుబ్బరామ శాస్త్రి. 8-30 వాద్యబృందం, 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: టి పూర్ణచంద్రరావు. 9-30 (ఢిల్లీ నుండి రిలే), 9-50 కె. అంబుజవల్లి: వీణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రంగూన్ రైలుప్రమాదములో 40 మంది దుర్మరణం

తిరుగుబాటుదార్ల దుష్కార్యలు

రంగూన్, మార్చి 27

కరేన్ తిరుగుబాటుదారులు నిన్న రంగూన్ - మాండలే ఎక్స్‌ప్రెస్‌ను పడగొట్టడమువల్ల దాదాపు 40 మంది మరణించివుంటారని, మరో 80 మంది చెర పట్టబడి వుంటారని ఇక్కడ భావిస్తున్నారు.

రంగూన్ దిక్కుగా పయనిస్తున్న ఈ ఎక్స్‌ప్రెస్ తిరుగుబాటుదార్లు మూడుచోట్ల గండ్లు త్రవ్విన ఫలితముగా దానినుండి మూడు బోగీలు ఎగిరి ఆవల పడినాయి. వెంటనే ఆ దుండగులు ప్రయాణీకులపై విచక్షణారహితముగా కాల్పులు సాగించి, ప్రయాణీకులను నిలువు దోపిడీ చేసి, అందులో 80 మందిని బంధించి తీసుకపోయారు

మొన్న పశ్చిమ రంగూన్‌లో సంభవించిన ఇటువంటి రైలుప్రమాదంలో 8 మంది మరణించారు.

పోలియో వ్యాధిపై గోష్ఠి

విజయవాడ, మార్చి 27

పోలియో వ్యాధి ఒక ప్రత్యేక రకపు అంటువ్యాధి. దీని నిర్మూలనకు అత్యంత శ్రద్ధతో కృషిచెయ్యాలి అని బొంబాయి గ్రాంట్ వైద్యకళాశాల ప్రొఫెసర్ డాక్టర్ పి. వి. ఘర్‌పురే గతరాత్రి ఇక్కడ పోలియోవ్యాధిపై ఏర్పాటైన సదస్సులో ప్రసంగిస్తూ అన్నారు.

భారతీయ వైద్య సంస్థ విజయవాడశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈసదస్సుకు డాక్టర్ అచ్చమాంబ (ఎం.పి) అధ్యక్షత వహించారు.

విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాలనుండి వందమంది వైద్యులకుపైగా హాజరయ్యారు.

మద్రాసు, బొంబాయి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు నిపుణులు ఈవ్యాధికి సంబంధించిన వివిధ అంశాలపై తమ వ్యాసాలను చదివి వినిపించారు.

డాక్టర్ ఘర్‌పురే తమ బృందం ఈరాష్ట్రంలో వ్యాపించిన పోలియో వ్యాధి వివిధ రకాలను పరిశోధించగలదని ఈవ్యాధిని కుదర్చడానికి మన దేశములో మందేదీలేదని తెలియజేశారు.

జూన్ మొదటిభాగంలో ఒరిస్సాలో ఎన్నికలు

రాజ్యసభలో హోంమంత్రి శ్రీ లాల్ బహద్దర్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 27

ఈయేడాది జూన్ మొదటి భాగములో ఒరిస్సా శాసనసభకు ఎన్నికలు జరుగుతాయని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి యీ వేళ రాజ్యసభలో ప్రకటించారు.

జూన్‌లో ఎన్నికలు జరిపే అవకాశాన్ని గురించి చీఫ్ ఎన్నికల కమీషనర్‌తో సంప్రదించిన తరువాతనే యీ నిర్ణయముగైకొనబడిందట ఒరిస్సాలో రాష్ట్రపతి పాలన 14 నెలల కాలాపొడిగించదలచలేదని కాని ఎన్నికలు దేశమంతటితోపాటుగా జరగాలంటే ఆ పొడిగింపు అవసరమౌతున్నదని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అన్నారు.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

ప్రకటన

దిగువ నుదాహరించిన వ్యవహారముల చర్చించుటకుగాను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వాటాదార్ల అసాధారణ సర్వసభ్య సమావేశమును కంపెనీ రిజిష్టర్ కార్యాలయము "మెహర్ మంజిల్" హైదరాబాద్ P. O. హైదరాబాద్‌నందు 28-4-1961 శుక్రవారం సా॥ 4-0 గం. జరుపబడునని ఇందుమూలమున తెలుపనైనది.

1. (ఎ) ఇండస్ట్రీస్ (ఇ. ఎఫ్.) డిపార్టుమెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, 1931 జనవరి 1వ తేదీనుండి కంపెనీ సెక్రటరీ మరియు ట్రెజరార్ల పదవిని తమ ఇష్టానుసారము విరమించుకొనుట.

(బి) కంపెనీ బోర్డువారు 1960 డిసెంబర్ 28వ తేదీన జరిపిన సమావేశములో కంపెనీ సెక్రటరీస్ మరియు ట్రెజరార్స్‌కుగల హక్కులన్నిటిని తీసివేసుకొని 1961 జనవరి 1వ తేదీ నుండి కంపెనీ డైరెక్టర్‌గా కంపెనీ వ్యవహారముల చూచుటకు నియమించబడిన శ్రీ సి. దామోదర రెడ్డిగారు, తమ డైరెక్టర్ పదవికి 17-1-61 నుండి రాజీనామా యిచ్చియున్నందున అప్పటినుండి వారి పరోక్షమున పనులన్నియు సైర్మన్ గారిచే నిర్వహించబడు చున్నవి డైరెక్టర్లబోర్డు పర్యవేక్షణ, నిర్వహణ క్రింద కంపెనీయొక్క ప్రతిరోజు వ్యాపారము, కంపెనీ నిర్వహణ కొరకు యీ అధికారములన్నియు 1-1-1961 నుండి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌కు అప్పగించబడినవి

(సి) కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్‌యొక్క 105వ ఆర్టికల్ లోని క్రమము ప్రకారము మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయము విరమించుటకు వీలులేదని బోర్డువే తీర్మానించనైనది. మేనేజింగ్ డైరెక్టర్ పదవి ఇన్‌సా-ఫ్రాక్టోపంటి ఏదయిన కారణమువల్ల డైరెక్టర్ కార్యాలయము నుండి విరమించదలచే యెడల ఇతర డైరెక్టర్ల ప్రకారము తీసివేయుటకు అయోగ్యులుగా పరిగణించి అవే నిబంధనలనుబట్టి తీసివేయబడును

2. 1960 కంపెనీల (సవరణ) చట్టము ప్రకారము సవరించబడిన 1956 కంపెనీల చట్టపు 293 సెక్షన్‌లో కోరబడిన ప్రకారము పరిశీలించి అవసరమయ్యే యెడల దిగువ తీర్మానమును సాధారణ తీర్మానముగా ఆమోదించుట:-

కంపెనీయొక్క చెల్లించబడిన మూలధనము మొత్తమును మరియు రు. 25 కోట్ల మేరవరకు దాని ఫ్రీ రిజర్వుల అభివృద్ధికి, ద్వితీయ, తృతీయ పంచవర్ష ప్రణాళికలలో కంపెనీ అభివృద్ధి కార్యక్రమము ప్రవేశపెట్టుటకు కంపెనీ ఉపయోగమునకు డబ్బు అప్పు తీసుకొనుటకు కంపెనీ డైరెక్టర్ల బోర్డువే అనుమతి పొందబడినదని ఇందుమూలమున తీర్మానించనైనది.

3. పరిశీలించి అవసరమయ్యే యెడల దిగువ తీర్మానమును సాధారణ తీర్మానముగా ఆమోదించుట:-

కంపెనీ మాజీ న్యాయ సలహాదారుడైన శ్రీ ఎన్. బి. చెన్నాయ్‌కు సర్వీసు చేయబడిన సంవత్సరములకు కంపెనీయొక్క గ్రాట్యుటీ నిబంధనల ప్రకారము నిర్ణయించబడిన రేటుతో లెక్కించి మొత్తము గ్రాట్యుటీ రు. 1071-43 న. పైసలు యిచ్చుటకు నిశ్చయించుకొని మంజూరి చేయుటలో డైరెక్టర్లు చర్య తీసుకొనుటకు తీర్మానించనైనది.

"మెహర్ మంజిల్"
హైదరాబాద్ (P. O.)
హైదరాబాద్ (ఆం-ప్ర)
తేది. 28-3 1961

బోర్డు అనుమతిన
ఆర్. ద్వారక ప్రసాద్
సెక్రటరీ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.

(1956 కంపెనీల చట్టముయొక్క 173వ సెక్షన్‌లో కోరబడిన ప్రకారం) నోటీసుయొక్క 2, 3 అంశముల క్రింద తీర్మానముల వివరణాత్మకమైన జాబితా:-

అంశము 2:- 21-9-1956న జరిపిన 35వ సర్వసభ్య సమావేశములో 1956 కంపెనీల చట్టపు 293 (1) (డి) సెక్షన్ నిబంధనల ప్రకారము ఆమోదించబడిన సాధారణ తీర్మానములో 293 (1) డి సెక్షన్‌లో నిర్ణయించబడిన పరిమితి చాలనందున అప్పులు ఎక్కువగా తీసుకొనుటకు కంపెనీ డైరెక్టర్లబోర్డు ఆమోదము పొందిన విషయము వాటాదార్లకు తెలిసియున్నది. ఏమయినప్పటికి పైన పేర్కొనబడిన 293 (1) (డి) సెక్షన్‌కు 1960 (సవరణ) కంపెనీల చట్టములో యీ మధ్య ప్రచురించబడిన (1) వివరణలో కంపెనీ డైరెక్టర్ల బోర్డువే తీసుకోబడిన అప్పుల మొత్తమును పైన పేర్కొనబడిన సెక్షన్‌లో గుర్తించ చూపబడిన హక్కుకు సంబంధించిన దానిని సర్వసభ్య సమావేశములో ప్రతితీర్మానము కంపెనీచే ఆమోదించబడవలెనని కోరనైనది. మరియు అట్టి తీర్మానపు కాపీని దానిలో కోరబడిన ప్రకారము కంపెనీల రిజిష్ట్రారుకు పంపించవలెను.

కంపెనీ అభివృద్ధి గురించి డైరెక్టర్లబోర్డు ఆలోచించినప్పుడు కంపెనీ వాటాధనము మరియు దాని ఫ్రీ రిజర్వుల మొత్తమునకు అనుగుణంగా పొందుటకు నియమించిన పరిమితి వరకు పైకము అప్పుగా తీసుకొనుటకు వారు అంగీకరించవలసి యుండును. పై తీర్మానమును ఆమోదించవలెనని కోరనైనది.

అంశము 3:- కంపెనీ న్యాయ సలహాదారుగా శ్రీ ఎన్. బి. చెన్నాయ్ గారు చేసిన సర్వీసు పరిశీలించి. దాని ప్రకారము ప్రత్యేక విషయముగా తీసుకొని కంపెనీ గ్రాట్యుటీ నిబంధనలలో నిర్ణయించబడిన రేటు ప్రకారము గ్రాట్యుటీ చెల్లించుటకు కంపెనీ బోర్డు తీర్మానించవలెనని న్యాయ సలహాదారుగావున్న చెన్నాయ్‌గారు కంపెనీలో పూర్తి సమయము ఉద్యోగికాదని ప్రభుత్వ ఆడిటర్లు పుష్టిపరిచి యున్నందున యీ గ్రాట్యుటీ మంజూరుకు వాటాదార్ల అంగీకారము అవసరమై యున్నదని పై తీర్మానమును ఆమోదించగలదని కోరనైనది.

ప్రకటన

ఇరుమగాలమున సంబంధించిన వారందరికి తెలియ జేయునదేమనగా, హైదరాబాద్ మహారాజ్ గంజ్ నివాసి శ్రీ కట్టా మల్లప్ప వల్ద్ కట్టా రాధయ్యగారు అవిభక్త కుటుంబమునకు గల ఆస్తులతోను మరియు తన తరపున మరియు కుమారుల తరపున ఉస్మాన్‌గంజ్‌లో "కట్టా మల్లయ్యగారి రాధ్యయ్య" అను పేర కపిషన్ ఏజంట్లుగా కట్టా శ్రీ శైలంగారితో గల భాగస్వామ్య హక్కులను 21-10-1960 నుండి అమలుబరుగునట్లుగా 21-3-961 తేదీన రిజిష్టరు పత్రముల ద్వారా తనకుగల ఆస్తుల హక్కులను వదలుకొన్నారు.

కట్టా రాధయ్య
కట్టా మల్లయ్యగారి
రాధయ్యగారి దుకాణం,
హైదరాబాద్ } ఉస్మాన్‌గంజ్,
28-3-61 } హైదరాబాద్

దివాన్ దేవిడి వద్ద 2-4-61
ఆదివారం ఉ॥ 10.0 గం॥

గొప్ప వేలం

పెద్దమొత్తములోగల రంగూన్ టేక్‌వుడ్ దూలములు వాసములు, తలుపులు, కిటికీలు, ఇనుపకమ్ములు గర్డర్లు, జింక్‌షీట్లు, నిర్మాణపు సామగ్రి మరియు, ఫర్నిచర్, క్యాకిరీ, డ్యూరీలు సైకిళ్ళు, మరియు ఉపయోగాత్మకమైన అనేకవస్తువులు గలవు.

1-4-61 తనిఖీ

జె. మూసా & సన్స్
ఆక్షనీర్స్. ఫోన్: 5111.

మంగళ, బుధ, గురువారములు
సా॥ 2-30 లకు
ప్రత్యేక మ్యాటినీ.

జాతక ఫలం

సూర్యకళ, చలం, రంగారావు, సూర్యకాంతం.

కమల్
బాదర్‌ఘాట్. హైద్రాబాద్.
(Nima)

వచ్చే ఎన్నికలకు కాంగ్రెస్ సన్నాహాలు

నిజలింగప్ప, పాటిల్, లాల్ బహదూర్ లతో సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 27

రాబోయే సాధారణ ఎన్నికలలో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు కాంగ్రెస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం నిన్న ఒకత్రిసభ్య సంఘాన్ని ఏర్పాటుచేసింది శ్రీయుతులు నిజలింగప్ప, యస్. కె. పాటిల్, లాల్ బహదూర్ శాస్త్రి ఇందులో సభ్యులు పార్టీ ఎన్నికల ప్రచార బాధ్యత శ్రీ ధేబర్‌కు అప్పగించబడింది.

పార్టీ అభ్యర్థుల నిర్ణయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇవ్వడానికై దాదాపు 80 మంది పరిశీలకులను నిర్ణయించే అధికారం కాంగ్రెస్ అధ్యక్షునకు ఇవ్వబడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలతో సంప్రదించి మూడు, నాలుగు రోజులలో ఈపరిశీలకుల పేర్లను ప్రకటించగలరనుకుంటున్నారు.

ఈపరిశీలకులు అభ్యర్థుల నిర్ణయంలో ప్రముఖ పాత్ర వహించాల్సుండటం దృష్ట్యా "ఉత్తములు, నిష్పాక్షికులు"లైన కాంగ్రెస్‌వారే ఈ పరిశీలకులుగా ఏర్పాటుచెయ్యబడతారని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. కాంగ్రెస్‌లో చీలిక లేర్పడిన రాష్ట్రాలలో వీరి పాత్ర మరీప్రముఖమైనది.

ఎన్నికల సంఘ సమావేశానంతరం కాంగ్రెస్ పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు కొద్దిసేపు సమావేశమై కాంగ్రెస్ శాసనసభ, పార్లమెంటరీ పార్టీలలో నూతనంగా చేర్చుకోబడిన సభ్యుల ప్రవేశాన్ని లాంఛనంగా ఆమోదించింది.

ఈ నూతనసభ్యులలో లోకసభకు చెందినవారు 4 గురు. ఆంధ్రప్రదేశ్ శాసనసభకు చెందినవారు 9 మంది ఉన్నారు.

లోకసభకు చెందిన నలుగురుసభ్యులలో శ్రీప్రభాకుసింగ్ దౌలతు(మాజీ కమ్యూనిస్టు); శ్రీఖాదిల్‌కర్ (ఇండిపెండెంట్) వున్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు చెందిన తొమ్మండుగురిలో అత్యధికులు ఇండిపెండెంట్ సభ్యులు.

ఒరిస్సాలో మధ్యాంతర ఎన్నికలను గురించి పార్లమెంటరీబోర్డు నేడు చర్చించలేదు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు మార్చి 27

ప్రారంభం	33-29
ముగింపు	33-17

ప్రస్తుతము బొంబాయిలో నిర్వహింపబడుచున్న "ఆశ్చర్యకర, సుందర దృశ్యాలు" అను యాత్రా ప్రదర్శనములోని ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌ను కేంద్ర రవాణా, రోడ్లమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ దర్శించినప్పటి దృశ్యం. రాష్ట్రమంతటి యాత్రాస్థలాలు మిక్కిలి రమ్యంగా ప్రదర్శింపబడిన ఈ ఆంధ్రప్రదేశ్ పెవిలియన్ ప్రతిరోజూ పెక్కుమందిని ఆకర్షించుచున్నది.

నిజామాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల సంరంభం

నిజామాబాదు, మార్చి 27

నిజామాబాదు మున్సిపల్ ఎన్నికల సంరంభం మహా జోరుగావుంది ఇచట సిటిజన్స్ కమిటి పక్షాన మార్చి 25 న 1000 సైకిళ్ళతో గొప్ప ఊరేగింపు తీయబడినది. నిజామాబాదు చరిత్రలో యిట్టి ఊరేగింపు జరుగుట యిదే మొదటి పర్యాయము. ఊరేగింపునకు శ్రీ కె. వి. గంగాధర్, శ్రీ ఎ. కిషన్‌దాస్ నాయకత్వం వహించారు. పోటీలోనున్న అభ్యర్థులు, వారి అనుచరులు యిందు పాల్గొని తమను గెలిపించవలసినదిగా నినాదాలు చేస్తూ నగర ముఖ్య వీధుల గుండా తిరిగారు.

నిజామాబాదు సమితి ఎన్నికలు మార్చి 30 న జరుపుటకు నిర్ణయించబడింది. ఆర్మూరు సమితి ఎన్నికలు మార్చి 31నమరియు కామారెడ్డిసమితి ఎన్నికలు ఏప్రిల్ 8 న నిర్వహింపబడును.

(మా. వి.)

వరంగల్ జిల్లాలో రోడ్ల అభివృద్ధి

20 సంవత్సరాల పథకం క్రింద 20 కోట్లు కేటాయింపు

వరంగల్, మార్చి 27

వరంగల్ జిల్లా పరిషత్ మొదటి స్థాయి సంఘము యీనెల 21న కలెక్టరు మొసిన్ బిన్‌పల్జీర్ అధ్యక్షతన కొత్తగా నిర్మించబడ్డ పరిషత్ కార్యాలయము హాలులో సమావేశమైంది.

కమలాపూరు ప్రీ ఎక్స్ టెన్షన్ బ్లాకును స్టేజి 1 బ్లాకుగాను, మహబూబాబాద్ పంచాయత్ సమితి బ్లాకును స్టేజి 2 బ్లాకుగాను ఏప్రిల్ 1 నుండి మార్చడానికి మంజూరీ ఇస్తూ నిర్ణయించబడింది.

20 సంవత్సరాల రోడ్లు అభివృద్ధి ప్రణాళిక క్రింద జిల్లా లో రోడ్లు నిర్మించే పనిని పూర్తి చేయడానికి ఈ జిల్లాకు రూ. 20 కోట్లు కేటాయించబడ్డాయని సమావేశములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలియ చేశారు.

గూడూరు గ్రామంలో ప్రతికుటుంబానికొక ప్రణాళిక అనే పథకము అనులు జరిపిన సందర్భములో ప్రత్యేకముగా రూపొందించబడ్డ నివేదికను నరసంపేట బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్వహణాధికారి అందచేశారు. గ్రామములో నివసిస్తున్న కుటుంబాలకు తీర్పవలసిన అవసరాలను వివరిస్తూ ఒక నోట్‌ను తయారు చేయవలసిందని ప్రాజెక్టు నిర్వహణాధికారికి జిల్లా కలెక్టరు సలహా యిచ్చారు.

ఉపాధ్యాయ సంఘ సమావేశం

మహబూబ్‌నగర్, మార్చి 27

స్థానిక బేసిక్ ట్రేనింగ్ స్కూలులో మార్చి 21 వ తేదీ సాయంకాలము 5 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారి అధ్యక్షతలో ఉపాధ్యాయసంఘసమావేశము జరుపబడి సంఘ భవిష్యత్తు కార్యక్రమాల్ని గూర్చిసంఘాధ్యక్షులు జానక్ రాంగారు కార్యదర్శి అహమద్ బిన్ సుల్తాన్‌గారు ఉపన్యసించిన తరువాత బోధన్‌లో జరుగుచున్న ఉపాధ్యాయ సంఘ మహాసభలలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనుటకై నిర్ణయించబడి కార్యదర్శిగారి కృతజ్ఞతానంతరము సమావేశము ముగింపబడినది.

(మా. వి)

లావోస్ పరిస్థితి

జోక్యం చేయరాదని కెన్నడీ, మాక్మిలన్‌ల ప్రకటన

కీవెస్టు, మార్చి 27

లావోస్‌లోని పరిస్థితి విషమించడాన్ని అనుమతించకూడదని అమెరికా అధ్యక్షులు శ్రీ కెన్నడీ, బ్రిటన్ ప్రధాని మాక్మిలన్ నిన్న విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో అంగీకరించారు.

ఇటీవల బ్రిటన్ పంపిన విజ్ఞాపనకు రష్యా "నిర్మాణాత్మకమైన, సముచిత సమాధాన మివ్వగలది"నే ఆశాభావాన్ని ఈ నాయకులిద్దరు తమ ప్రకటనలో వ్యక్తపరిచారు

నాలాయణగూడ టిపక్ మహాల్ సమీపంలోని తమనివాసంలో

పర్కాల మఠానికి చెందిన శ్రీ అభినవ రంగనాథ పర్కాల స్వామివారు ఈనెల 28 సాయంత్రం నుంచి హిందు మతం వేదాంత తత్వములపై ఉపన్యాసములు యివ్వ నిశ్చయించారు. మొదటిరోజున శ్రీ స్వామి వారు చేసే ఉపన్యాసమునకు రాష్ట్రగవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ హాజరవుతారని తెలుస్తున్నది.

ఢిల్లీలో త్రిపురనేని వర్ధంతి

శ్రీ అనంతశయనం జోహార్లు

కొత్తఢిల్లీ, మార్చి 27

"కవిరాజు అత్యంత ప్రతిభా సంపదుడు. స్వతంత్ర భావాలను వెదజల్లిన మేధావి పట్టుదలతో కట్టకడవటివరకు తన ఉద్యమమును సాగించిన కార్యశూరుడు ఆయన అభిప్రాయాలతో యేకీభవించలేను కాని ఆంధ్ర సారస్వత జగత్తులో ఆయన అద్భుతపాత్ర వహించినారనుటలో సందేహములేదు. అటువంటి మహనీయుని స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటించడం మనవిధి"అని లోక సభాపతి శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ మార్చి 19న యిచట వార్తు ఎవెన్యూలోని ఎం. పి. లక్లబ్‌లో జరిగిన కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి వర్ధంతి సభకు అధ్యక్షత వహించి కవిరాజు యొక్క పాండితీ గరిమను, కవిత్వ పాటవాన్ని కొనియాడారు.

సభకువచ్చిన పెద్దలకు ముందుగా కన్వీనరు శ్రీ కె. నారాయణరావు స్వాగతం చెప్పారు మంత్రి శ్రీ తెలవాడ గోపాలరెడ్డి, శ్రీ బి. అంజనప్ప శ్రీ కోటపున్నయ్య, శ్రీ యస్ చెన్నారెడ్డి, శ్రీ నారాయణస్వామి మున్నగు పార్లమెంటు సభ్యులు, అనేకమంది ఆంధ్ర ప్రముఖులు యీ సభలో పాల్గొన్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధిపతి ప్రొఫెసరు డాక్టరు శ్రీ వీరభద్రరావు మాట్లాడుతూ వీరేశలింగంగారి తరువాత అంతటివాడు రామస్వామి చౌదరిగారేనని, ఒకరు గద్యరచనలలోను మరొకరు పద్యధారలతోను సమాజములోని కుళ్ళును కడిగివారన్నారు. ఈ మహనీయులిద్దరు సంఘ శ్రేయమును కాంక్షించి, చిత్తశుద్ధితో పాటుపడినారన్నారు. కవిరాజు "మమతా రహిత"లయిన విమర్శకులని, వైద్యునివలె సమాజములోని "దుష్టాంగముల"ను సంహరించడానికి "శస్త్రచికిత్స" చేసిన నేర్పరి అన్నారు. స్వతంత్ర భావాలను అందించి, ఆయన తీవ్ర తర్జన భర్జనలకు గురిఅయి,కొందరిచేత అపార్థము కూడ చేసుకొనబడ్డారు. సత్యదృష్టితో పురాణాలను అవలోడనచేసి హేతువాద పటిమతో అధర్మాన్ని ఖండించారన్నారు. ద్వేషభావంతో ఆయన లయలు దేరారనడం శుద్ధ తప్పు అని. నమ్మినదానిని నిర్మొహమాటంగా ప్రబోధించిన ధైర్యశాలి అని శ్రీ వీరభద్రరావు అన్నారు.

తర్వాత శ్రీ లంకసత్యం మాట్లాడుతూ కవిరాజు జంకుగొంకులేని విమర్శకుడన్నారు. పండిత శ్రీ రాఘవరావు మాట్లాడుతూ సంస్కృతము, తెలుగు, ఇంగ్లీషుభాషలలో అసమాన పాండితి గల్గియుండి, ఆంధ్ర సారస్వతమునకు, సమాజమునకు అనన్యసేవ యొనరించిన అభ్యుదయగామి శ్రీ రామస్వామి చౌదరి అన్నారు. శ్రీ రామచంద్రరావు మాట్లాడుతూ కుల, మత ద్వేషాలకు అతీతముగా, రాగద్వేషాలకు దూరముగా, సత్యాన్వేషణే పరమావధిగా యెంచి కృషి యొనరించిన విప్లవ భావకుడు శ్రీ త్రిపురనేని అన్నారు. సభకు హాజరు కాలేక బౌద్ధవాఙ్మయ బ్రహ్మ శ్రీ దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగారు పంపిన సందేశమును శ్రీ వెంకటరెడ్డి చదివి వినిపించారు.

వందన సమర్పణతో సభ ముగిసినది. (వి. వి.)

అంతరిక్ష, భూభౌతిక శాస్త్రాలఉత్తమ పరిశోధనా వ్యాసం

రెండేళ్ళకొకసారి బహుమతి ప్రదానానికి నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 27

భారత అంతరిక్ష, భూభౌతిక శాస్త్ర విషయాల పత్రికలో ప్రతిరెండేళ్ళలో ప్రచురితమైన పరిశోధనా వ్యాసాలలో ఉత్తమమైన వ్యాసాన్ని రచించిన వారికి రు. 500లు నగదుగా గాని అంతటి విలువగల బంగారు పతకాన్ని గాని బహూకరించడానికి భారత ప్రభుత్వము నిర్ణయించారని కేంద్ర రవాణా, కమ్యూనికేషన్లు మంత్రి డాక్టరు పి. సుబ్బరాయన్ ఈ మధ్య ప్రపంచ అంతరిక్ష శాస్త్ర దినోత్సవము సందర్భములో వెల్లడించారు. మొదటి సారిగా ఆ బహుమతి 1962 మార్చి 23వ తేదీన జరుగనున్న ప్రపంచ అంతరిక్ష వ్యవహారాల దినోత్సవ సందర్భములో ఆ పత్రికలో 1960-61 సంవత్సరాలలో ప్రచురితమైన ఉత్తమవ్యాసాన్ని రచించినవారికి బహూకరించబడుతుంది. డాక్టరు సుబ్బరాయన్ ఆ సందర్భములో మాట్లాడుతూ ఆ పత్రికకు అంతర్జాతీయ పరిశోధనా పత్రికలలో అగ్రస్థానమున్నదని, అంతరిక్ష శాస్త్ర పరిశోధనలను ప్రోత్సహించడానికి పై బహుమతి ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం నిర్ణయించినదని చెప్పారు.

నగర వార్తలు

రైఫిల్ షూటింగ్‌లో శిక్షణసంస్థ

కీ. శే. పండిత గోవింద వల్లభ పంత్ స్మారక చిహ్నంగా రైఫిల్ షూటింగ్‌లో శిక్షణ యిచ్చే పాఠశాలను నెలకొల్పాలని ఆంధ్ర ప్రదేశ్ షిఖార్ క్లబ్‌కు క్రీడలలో శిక్షణయిచ్చే ప్రముఖుడు అహ్మద్ మొహిద్దీన్ సలహా యిచ్చారు.

ఇలాంటి సంస్థను నెలకొల్పుటమనేది తటస్థిస్తే రక్షణ దష్ట్యా యువకులను సుశిక్షితులుగా తయారుచేయడానికి యిది దోహదకారి కాగలదని ఆయన అన్నారు.

మేయర్ శ్రీ దుసాజ్ నగర పర్యటన

మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమీషనర్, అదనపు వైద్యశాఖాధికారి అదనపు యింజనీరు స్థాయీ సంఘ అధ్యక్షులు వర్క్సు కమిటి చైర్మెన్, వార్డు కౌన్సిలర్ శ్రీ పి. నరసింహ, ప్రభృతులతో కలసి యీ నెల 24 న హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ రంగ్రేజ్ బజార్ నియోజక వర్గానికి చెందిన వివిధ ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ నివసించే పౌరులు రోడ్డు, నీటి సరఫరా మరుగుదొడ్లనుగురించి చేసిన ఫిర్యాదులను వారు విన్నారు —

నాట్య కళాని కేతన్ నూతన పాలకవర్గం

నాట్యకళాని కేతన్ సభ్యులు గత ఆదివారంనాడు సమావేశమై సంస్థ కొత్తకార్యవర్గానికి యీ క్రింది వారిని ఎన్నుకొన్నారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులు- శ్రీయుతులు జి. విసు లీ యి. విపెచ్. దేశాయ్, కార్యదర్శి సహాయ కార్యదర్శులు శ్రీయుతులు ఆర్. ఎస్. దేశాయ్, కె. జి. పరాందేలు, కోశాధికారి, దర్శక నిర్వాహకుడుగా శ్రీ జి ఎస్. జోషి తిరిగి ఎన్నికయినారు.

శ్రీ కె. డి. జాగీర్‌దార్, శ్రీ డి. జి. దేశాయ్, పాలకవర్గ సభ్యులుగా ఎన్నికయినారు.సంస్థఅధ్యక్షులు మరోయిద్దరిని పాలకవర్గ సభ్యులుగా నియమిస్తారు. —...

తెలుగు హిందీ సాహిత్య పరిషత్తు ప్రారంభం

హైద్రాబాద్, మార్చి 27

మార్వాడీ హిందీ విద్యాలయంలో హిందీ, తెలుగు భాషలకు చెందిన ప్రముఖరచయితల సమావేశం ఆదివారం ఉదయం జరిగినది. ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత శాఖాధ్యక్షులు డాక్టరు శ్రీ ఆర్యేంద్రశర్మ అధ్యక్షత వహించిరి. హిందీ వారపత్రిక సంగమ్ సంపాదకులు శ్రీ శివనందనశాస్త్రి ఇంతవరకు పరిషత్తు నిర్మాణసందర్భంలో జరిగిన కృషిని వివరించిరి. శ్రీ వేమూరి ఆంజనేయశర్మ పరిషత్తు ఆశయాలను వివరిస్తూ ఈ పరిషత్తు తెలుగురాని వారికి తెలుగునేర్పించుటకును, హిందీ ప్రచారమునకు తోడ్పడుటకును, హిందీ తెలుగుభాషలలోనికి ఉత్తమ గ్రంథములను అనువదింపజేసి ప్రచురించుటకును కృషిచేయగలదనిరి. ఉస్మానియా విశ్వవిద్యాలయం మరాఠీ శాఖాధ్యక్షులు శ్రీ మాధేకర్ శ్రీ రామకృష్ణధూత్ శ్రీ బి. రామరాజు సంస్థ అవసరాన్ని గురించి మాట్లాడిరి. సంస్థ సభ్యత్వరుసుము సంవత్సరమునకు రు. 5-00 లు ఉండునట్లును వంద మంది సభ్యులు చేరిన తరువాత కార్యవర్గమును ఎన్నుకొనుటకును నిర్ణయించడమైనది సంస్థ కార్యక్రమ నిర్వహణకు ఇరవై మంది సభ్యులతో అడ్‌హాక్‌కమిటీ ఎన్నుకొనబడినది శ్రీ వేమూరి ఆంజనేయశర్మ ఆ కమిటీకి సమావేశకర్తగా ఎన్నుకొనబడిరి. అడ్‌హాక్‌కమిటీ లోకి శ్రీ డాక్టరు ఆర్యేంద్రశర్మ, డాక్టరురామ నిరంజనపాండే డాక్టరు బి. రామరాజు, డాక్టరు శ్రీ రామశర్మ, మాధేకర్, దాశరథి, సి నారాయణరెడ్డి, వి.పి రాఘవాచార్యులు, రామకృష్ణధూత్, లుకంచంద్ జైన్, ఆర్. యం జోషి, పోతుకుచ్చి సాంబశివరావు, యస్. సి. యస్. వెంకటాచార్యులు, రాధాకృష్ణ జోషి గారలు సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

రెండు చర్మకర్మాగారాల మూసివేత

8 వందల మందికి నిరుద్యోగం

హైదరాబాదు, మార్చి 27

శ్రీఎస్. ఎల్లయ్య ప్రధానకార్యదర్శి ఆంధ్రప్రదేశ్ చర్మ పరిశ్రమ కార్మిక యూనియన్ ఒక పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:-

గడచిన ఈ మూడు నెలలో హైదరాబాద్‌లోని వి కె. నూరుల్లా చర్మ పరిశ్రమ మరియు ఉప్పల్ ప్రముఖ చర్మ పరిశ్రమ ఏ కారణము సూచించక అకస్మికముగా మూసివేయబడినవి. ఈ చర్యవల్ల 800 మంది కార్మికులు నిరుద్యోగులై సర్వనాశమునకు గురిచేయబడ్డారు.

కొద్దిరోజుల క్రితము చర్మ కార్మికుల రాయబార వర్గ మొకటి లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌ను కలసి ఈ విషయంలో కలుగజేసికొని యాజమాన్యముద్వారా ఈ పరిశ్రమలను తిరిగి తెరపించుటగాని, సహకార ప్రాతిపదికపై తెరపించుటగాని చేయవలసినదని అభ్యర్థించినది. లఘు పరిశ్రమల మంత్రి ఈ పరిశ్రమల తిరిగి తెరచుటకు గల అవకాశముల పర్యాలోచించగలనని, సహకార ప్రాతిపదికపై పాక్షికముగా ప్రభుత్వ యాజమాన్యముండునట్లు చూడగలనని హామీ ఇచ్చారు.

కొంత కాలం క్రితం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఒక కనిష్ట వేతన నిర్ణాయక సంఘమును మరియు ఒక తోళ్ల పరిశ్రమ సంఘమును రాష్ట్ర వ్యాప్తంగా చర్మకార పరిశ్రమను మెరుగుపరచుటకు నియమించినది. కాని ఇంతవరకు వీని ప్రతిపాదనలు క్రియారూపమును దాల్చలేదు. కాబట్టి అవసరమైన తక్షణ చర్యలు తీసికొని వీని సిఫార్సులను అమలు పరచుటకు ప్రభుత్వము పూనుకోవలెను.

నగరంలో వ్యభిచార నిర్మూలన

హైదరాబాదు, మార్చి 27

వ్యభిచారానికి నాంపల్లిలోని రెండు హోటళ్ళు గదుల అద్దెకిస్తున్నందు వల్ల నగర పోలీస్ కమిషనర్ వాని లైసెన్సుల రద్దు చేశారు.

మధ్య రాత్రి తర్వాత సూతాతమ హోటళ్ళ తెరచి ఉంచుతున్నందుకు ముప్పది హోటళ్ళ యజమానులు ప్రాసిక్యూట్ చేయబడినారు. 801 మంది రెడు ప్రవర్తకులు బాండ్ పెట్టబడినారు.

నిజామాబాద్‌లో లఘుపరిశ్రమలఅభివృద్ధి

నేటినుండే ఉద్ధృత ఉద్యమం ప్రారంభం

హైద్రాబాద్, మార్చి 27

లఘు పరిశ్రమల అభివృద్ధికై ఒక ఉద్యమాన్ని మార్చి 28వ నిజామాబాద్ టౌన్ హాల్‌లో ఆంధ్ర ప్రదేశ్ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రారంభిస్తారు.

లఘు పరిశ్రమల ఉద్ధృత అభివృద్ధి ఉద్యమాన్ని ఆరంభించినరాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి రాష్ట్రం. మొదట యీ ఉద్యమం వరంగల్‌లో ప్రారంభింప బడింది. అతర్వాత శ్రీకాకుళం, విశాఖపట్టణం చిత్తూరుజిల్లాలలో కూడ ప్రారంభింపబడింది. నిజామాబాద్ ఉద్యమం రాష్ట్రంలో అయిదవది.

మొదటివాలుగు ఉద్యమాలకన్నా నిజామాబాద్ ఉద్యమానికి ప్రత్యేకత వుంది. త్వరిత ఫలితాలను పొందుటద్దేశంతో అధికారులు తమతో కాముప్రారంభించుమని చెప్పు పరిశ్రమలకు కావలసిన యంత్రముల వివరాలను, ధరలను యీ సందర్భములో తీసుకవెళుతారు. పరిశ్రమల వారంభించదలచుకొనువారు కిరాయ - కొనుగోలు పద్ధతిపై తమకు నచ్చిన యంత్రములను శీఘ్రముగా కొనుటకు ప్రోత్సాహ మిచ్చేందుకై యీవిధమయిన యేర్పాటు చేయబడింది. ఇతరులకు తమ పరిశ్రమలలో యంత్రముల సద్వినియోగించుకొనువిషయములోవారెట్టి యంత్రములను వాడాలో సలహాలివ్వబడతాయి. వడ్రంగము, కమ్మరి, చర్మ, తదితర పరిశ్రమలకు కావలసిన యంత్రములతోఅమర్చబడినమొబైల్ వ్యాన్‌లలో జిల్లా వివిధ కేంద్రాలకు కేంద్ర లఘు పరిశ్రమల అధికారులు వెళ్తారు.

వివిధ యంత్రముల వివరాలను ఉత్పత్తిదారులకు బోధించుటే కాకవారు యెట్టిపరిశ్రమలు స్థాపించాలో ఆపరిశ్రమలకు అవసరైనయంత్రాలేవో అధికారులు తెలుపుతారు. జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషన్ మంది ఉత్పత్తిదారులకు, కావలసినయంత్రాలను కిరాయ - కొనుగోలు పద్ధతిపై తీసుకొనునటుల వారిని ప్రోత్సహిస్తారు.

భారత ప్రభుత్వ కేంద్ర లఘు పరిశ్రమల సంస్థ (హైద్రాబాద్) యీ వరకే నిజామాబాద్ జిల్లా కన్నే కేంద్ర అచల లఘు పరిశ్రమలను స్థాపించుటకువున్నవాటిని విస్తృతంచేయుటకు మిక్కిలి అవకాశాలున్నవని తమ నివేదికలో పేర్కొన్నది.

వివిధ స్థాయిల తెరవబడిన క్రొంగొత్తలో లఘు పరిశ్రమల సమీక్షణ చేయాలని లఘు పరిశ్రమల శాఖ తీసికొన్న నిర్ణయం దృష్ట్యా యీ ఉద్యమాలు ప్రారంభించబడుతున్నవి. ఆంధ్రప్రదేశ్ లోలఘుపరిశ్రమలకార్పొరేషన్ సంస్థ (భారత ప్రభుత్వం), జాతీయ లఘుపరిశ్రమల డైరెక్టొరేట్ (ఆం. ప్రా.) జాతీయలఘుపరిశ్రమలకార్పొరేషన్ వివిధ జిల్లా పరిషత్తులు, అధికార వీధనీలు మొదలగువాటి సమష్టి కృషి వలన యీపనినిర్వహింపబడుచున్నది.

సెంట్రల్ లైవ్ స్టోక్ ఫార్మ్

1-4-1961 నుండి అప్ మద్రాస్ మెయిలు రాయచూరు 12-55 నిముషాలకు బయలుదేరగలదని 25-3-61 నాడు ప్రకటింపబడిన విధంగా 5-30 కి గాదని ఇందుమూలకముగా ప్రజలకు తెలుపబడుచున్నది. ఈ రైలు బొంబాయికి 5-30 లకు చేరగలదు.

ప్రకటన

ఇందుమూలముగా వ్యవసాయ సంబంధిక వస్తువుల వ్యాపారస్తులెల్లరికి తెలియపరచుట యేమనగా 1961 వ సం॥ ఏప్రిల్ 30 వ తేదీ లోపుగా తమ తమ మార్కెటు లైసెన్సులను, కొత్త ఆర్థిక సంవత్సరమగు 1961-62 కు మార్పు చేయించుకొనవలయును. పై చెప్పబడిన తేదీ లోపుగా మార్పు చేయించుకొననిచో 15 వ మే 1961 వరకు లైసెన్సు ఫీజులో 50% జరిమానాతో వసూలుచేయబడును. ఆ పిదప మార్పు చేయించినచో లైసెన్సు ఫీజు ఎంతోనో అంతే జరిమానాతో 31 వ మార్చి 1962 వరకు వసూలుచేయబడును.

క్రొత్తగా లైసెన్సు తీసుకొనగోరువారు తమ తమ వ్యాపారము ప్రారంభించిన 3 మాసముల లోపుగా లైసెన్సు పొందవలెను. అటు పిదప తీసుకొనినచో లైసెన్సు ఫీజు అంత జరిమానా వసూలుచేయబడును.

ఛైర్మన్
మార్కెటు కమిటి. హైద్రాబాదు.

31-3-61 శుక్రవారం మ్యాట్నీతో విడుదల!

లోకంలోని వివిధ రకాల భార్యాభర్తల స్వభావాలను వినోదంగా, విజ్ఞానంతో బోధించే ఉత్తమ చిత్రం.

ప్రసాద్ ఆర్టుపిక్చర్సువారి:

భార్యాభర్తలు

నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, పద్మనాభం, కృష్ణకుమారి, గిరిజ, సూర్యకాంతం, సంధ్య, నిర్మల.

దర్శకత్వం: ప్రత్యగాత్మ. సంగీతం: రాజేశ్వరరావు. నిర్మాత: ఎ. వి. సుబ్బారావు.

ఒకే సారి:

కమల్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్. శ్రీనివాస్ వరంగల్.

—నవయుగ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

సినీప్రేక్షకుల అభిమాన విత్రం

బసంత్ అండ్ హోమివాడియా సమర్పించు

మహత్తర చిత్రం:

జబక్

(పూర్తి గేవాకలర్ చిత్రం)

తారా: శ్యామ, మహిపాల్, పన్‌వార్, దేశాయ్, అతర్‌ఖాన్, కేప్, సోలంకి.

నిర్మాత, దర్శకుడు: హోమి వాడియా. సంగీతం: చిత్రగుప్త.

(హిందీ చిత్రం) అశోక్ హైద్రాబాద్. నేడు 8 ఆటలు: 9-15, 6-30, 9-30 గం॥ తరువాత మార్పు:- మార్కండేయ- వరంగల్

(తెలుగు చిత్రం) మనోహర్ సికింద్రాబాద్. నేడు 2 ఆటలు: 6-30 మరియు 9-30.

—డిస్ట్రిబ్యూటర్స్: సిగ్రా.

ప్రకటన

ఇందుమూలముగా వ్యవసాయ సంబంధిక వస్తువుల వ్యాపారస్తులెల్లరికి తెలియపరచుట యేమనగా 1961 వ సం॥ ఏప్రిల్ 30 వ తేదీ లోపుగా తమ తమ మార్కెటు లైసెన్సులను, కొత్త ఆర్థిక సంవత్సరమగు 1961-62 కు మార్పు చేయించుకొనవలయును. పై చెప్పబడిన తేదీ లోపుగా మార్పు చేయించుకొననిచో 15 వ మే 1961 వరకు లైసెన్సు ఫీజులో 50% జరిమానాతో వసూలుచేయబడును. ఆ పిదప మార్పు చేయించినచో లైసెన్సు ఫీజు ఎంతోనో అంతే జరిమానాతో 31 వ మార్చి 1962 వరకు వసూలుచేయబడును.

క్రొత్తగా లైసెన్సు తీసుకొనగోరువారు తమ తమ వ్యాపారము ప్రారంభించిన 3 మాసముల లోపుగా లైసెన్సు పొందవలెను. అటు పిదప తీసుకొనినచో లైసెన్సు ఫీజు అంత జరిమానా వసూలుచేయబడును.

ఛైర్మన్
మార్కెటు కమిటి. హైద్రాబాదు.

31-3-61 శుక్రవారం విడుదల

ఆర్. పి. ఫిలిమ్స్!

అమర్ రహే యే ప్యార్

తా: రాజేంద్రకుమార్, నందా, నళినీజయవంత్, రాధాకృష్ణన్, హనీ.

దర్శకత్వం: ప్రభు. సంగీతం: సి రామ్‌చంద్ర. లిరిక్స్: ప్రదీప్.

ప్రభాత్ హైద్రాబాదు. ప్రతిరోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

ప్యారడైజ్ సికింద్రాబాదు. ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

(